

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 80 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 11, ఫిబ్రవరి 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# రాక్షస "కబ్జాలకు" రాచ"మర్యాదలు

## భూ కబ్జాలలో ఆరితేరుతున్న భూకబ్జా రౌడీలు

ప్రభుత్వ శాఖలను బోల్తా కొట్టిస్తూ కబ్జాలకు ఎగబడుతున్నారు

ప్రభుత్వ భూములను కనురెప్పపాటులో మాయం చేస్తున్నారు

అమాయకుల ప్రైవేట్ భూముల్లో ఎక్కడ చూసినా కబ్జాలే కబ్జాలు

భూకబ్జాదారులకు ప్రత్యక్షంగా పరోక్షంగా వత్తాసు పలుకుతున్న అధికారులు

ఇంకా ధరణి రాజ్యమేనా ప్రజల గోడు వినేదేవరు

రాష్ట్రంలో అత్యంత సంపన్నులు చలామనౌవుతున్నది చదువురాని భూకబ్జాదారులే

అధికారులు కూడా వాటాదారులుగా మారిపోతున్నారు... ఇదెక్కడి విచిత్రమో

డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సామాన్యుల భూములను హరించి వేయడానికి భూకబ్జాదారులు రోజుకొక కొత్త డ్రామాలు ఆడుతున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు. ఇంచుమించు రాష్ట్రమంతా భూకబ్జాల వ్యవహారాలలో కబ్జాదారులు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. పేదల భూములకు రక్షణ కరువై అంగలారుస్తున్నారని మదనపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారులను మందలియ్య వశపడడం లేదన్నారు. అక్రమ కబ్జాలతో తెలంగాణ భూఉపరితలం నిండిపోతుండగా తెలంగాణ రాష్ట్రం

- మిగతా 2లో..




# తెలంగాణలో భారీగా విద్యుత్ వినియోగం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అనుగుణంగా సరఫరా చేస్తున్న తెలంగాణ విద్యుత్ సంస్థలు

4

# స్కూల్ బాలికపై యువకుడు అత్యాచారం.. ఆపై ఆటో డ్రైవర్

**ఆంధ్రప్రదేశ్(జై భీమ్ న్యూస్)**



స్కూల్ బాలికపై యువకుడు అత్యాచారం.. ఆపై ఆటో డ్రైవర్ స్కూల్ బాలికపై ఓ యువకుడితో పాటు ఆటో డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన నెల్లూరులో చోటు చేసుకుంది. గత నెల 29న ఆటో డ్రైవర్ సునీల్ బాలికను స్కూల్‌కు ఆటోలో తీసుకెళ్తుండగా..సతీష్ బైక్‌తో అనుసరించాడు. దారిలో బాలికకు వాంతి కాగా..ఆమెను ఇంటికి తీసుకెళ్తానని సతీష్ బైక్‌పై తీసుకెళ్లాడు. మార్గమధ్యలో బాలికపై లైంగికదాడి చేశాడు. సాయంత్రం స్కూల్‌కి తీసుకొచ్చి పాఠశాల ఆటోలో ఎక్కించి వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఆటో డ్రైవర్ సునీల్ కూడా బెదిరించి లైంగికదాడికి ఒడిగట్టాడు.

# "కలం" కొమ్ము కాయదు

సమస్యలపరంగా పోరాడుతుంది

అవమానాలను తట్టుకుంటుంది

ప్రత్యక్ష దాడులకు తలొగ్గదు

దాడులను ఎదుర్కొంటుంది సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది

జర్నలిస్టులను అవమాన పరుస్తున్న చిల్లర వెదవలు

మనిషికి కులమైన ఉండాలి గుణమైన ఉండాలి ఈ రెండు లేకపోతే వాడు మనిషి కాదు

ఎంగిలి "ఇస్తారా"కులు ఏరుకుతినే బుద్ధి ఇంకెప్పుడు మారుతుంది

పైస జీతం లేకుండా సమాజాన్ని మేలుకొలుపుతున్నాం

పందికొక్కుల ప్రభుత్వ సొమ్మును పక్కనేసుకున్న పరువు లేని వెధవలకు ఏం తెలుస్తుంది

కన్నతల్లి లాంటి వ్యవస్థలను కాలరాస్తున్న సిగ్గుమాలిన సన్నాసులు

కలం జోలికి వస్తే ఊరుకునేది లేదు

త్వరలో అవినీతి,అక్రమార్కులపై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడబోతున్నాం

డాక్టర్ బరిగెల శివ

5

# ఉద్యమ సింహాల సమావేశం

నేడు ముఖ్యమంత్రితో భేటీకానున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ.అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోనున్న ఇరువురి సమావేశం

వర్గీకరణ అంశంతో పాటు ప్రాముఖ్యమైన అంశాల పట్ల సుదీర్ఘంగా చర్చించుకునే అవకాశం ఉంది



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది రెండు ఉద్యమ సింహాలు కలుసుకునే సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతున్న తీరు రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత సంతరించుకొనుంది. నేడు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కలవబోతున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అమలపట్ల ఇచ్చిన హామీలు నెరవేర్చి వర్గీకరణ ఆమోదానికి ఈకీకృత నిర్ణయం చేసి జాతి ప్రజలకు అంకితం చేసిన తీరు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు, అభినం దనలు తెలపనున్నట్లు సమాచారం.. వర్గీకరణలో చిన్న చిన్న అంశాల పట్ల లోటుపాట్లు జరిగాయని వాటన్నిటిని సీఎం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కర మార్గం ఏర్పాటు చేయడంతో పాటు భవిష్యత్తులో ఎస్సి వర్గీకరణ ఆమోదంపై ఎలాంటి సంకోచాలు ఏర్పడకుండా అవరోధాలు కలుగకుండా చట్టబద్ధతను రూపించబడే విధంగా కోరనున్నట్లు తెలియ వస్తుంది. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు మేధావి ఉద్యమకారులు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరంగా



పోరాటాలు చేసి విజయాలు సాధించిన చరిత్రకారులుగా సీఎం రేవంత్ రెడ్డి ఆటూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగలు చరిత్రలో నిలిచిపోనున్నారు. నేడు జరగబోయే సమావేశం ప్రతిష్టాత్మక నిర్ణయాలకు ప్రాణం పోయనుంది. ఇరువురి సమావేశానికి ఒకవైపు కాంగ్రెస్ ఉద్యమ నేత అద్దంకి దయాకర్ మరోవైపు జై భీమ్ సంస్థ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా ప్రయత్నించి సఫలీకృతులైనారు నేడు జరగబోయే సమావేశం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఎస్సి కుల వర్గీకరణ ఆమోద నిర్ణయాలు విజయం సాధించబోతున్నాయని తలుద్దాం..

# కమలాపూర్ ఎమ్మార్వోపై కలెక్టర్‌కి ఫిర్యాదు

నివాస గృహాలను కూలగొట్టే కుట్ర పన్నిన ఎమ్మార్వో

విచారణ లేకుండా తప్పుడు పాస్బుక్ మంజూరు చేశాడు

వివాస్పాద ఎమ్మార్వో సురేష్ కుమార్ పై పలు అభియోగాలు కలవు

ప్రజలను వేధించడం సారుకు వెన్నతో పెట్టిన విద్య

పట్టా పాస్ పుస్తకం జారీ చేసిన విధానంలో ఇండ్లు అని రాసి రైతు భరోసాకు ఎంపిక చేసాడు

ప్రజలను వేధిస్తే సారుకు జరిగే ఉపయోగం పెద్ద మొత్తంలో లభిస్తుందా?

కార్యాలయంలో తప్పుచేసి పై అధికారులపై నేడుతున్నాడు..

సామాన్యమైన బడుగు జీవులను పోలీస్ స్టేషన్లో పెట్టించి వేధిస్తున్నాడు.

సీఎం సార్ గీ ఎమ్మార్వో పై చర్యలు తీసుకోండి

వివరాలు 4లో



# ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

పేదలకు అసౌకర్యం కలిగించే విషయాల్లో చర్యలు వేగవంతం చేయండి

ఇసుక మాఫియా పై ఉక్కుపాదం మోపండి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పక్కాగా ఇసుక రవాణా జరగాలి

పేదలకు జరుగుతున్న మేలుకు అడ్డంకులు సృష్టిస్తే కఠినంగా శిక్షించండి

విజిలెన్స్ అధికారులకు పూర్తి హక్కులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి సంబంధించి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని,రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. ఆ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని చెబుతూ

- మిగతా 2లో..



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

## సంపాదకీయం

# నిర్బంధ తరలింపు దేశానికి మచ్చ!

దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ భారత్‌కు 1915లో తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తుండే 'ప్రవాసీ భారతీయ దివస్' కార్యక్రమంలో ప్రధానులు విదేశాల్లోని భారత సంతతి వ్యక్తులు (పిఐఒలు), ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు)ను ఉద్దేశించి చేసిన ప్రసంగాల్లో వారిని భారతమాత రాయబారులని అభివర్ణించారు. వారు భారత సంస్కృతికి, నాగరికతకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు. విదేశాల్లోని భారతీయులు 'భారత దేశ దూతలు' అని ప్రధాని నరేంద్ర మోడీ క్రితం నెల భువనేశ్వర్‌లో ప్రవాసీ భారతీయుల సమావేశంలో చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ (యుఎస్)లో అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణకు గురైన, స్వదేశానికి తిరుగు ప్రయాణం కావలసి వచ్చిన, యుఎస్ సైనిక విమానంలో పంపిన భారత వలసవాదులు మరొక విధంగా రాయబారులు. భారత ప్రతిభ, వ్యాపారం, సంస్కృతి లేదా నాగరికత గురించి కాకుండా అవకాశాల లేమి, ఏదో విధమైన వివక్షకు గురికావడం, దేశంలో నివసించలేక అక్రమ వలస ఇక్కట్లకు లోనుకావడం గురించి ప్రపంచానికి వారు గుర్తు చేస్తుంటారు. మానవ హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛకోసం వారి ఆందోళన కారణంగాను, విదేశాల్లో భారతీయ శ్రామికులకు అధ్వాన చెల్లింపుల దుస్థితి దృష్ట్యాను ఐరోపా కాలనీలకు భారతీయ శ్రామికుల నిర్బంధ తరలింపుపై జాతీయోద్యమ నాయకత్వం సరైన దృష్టి పెట్టకపోవడం భారతమాత ముఖంపై నల్లని మచ్చ. జాతీయవాద నాయకత్వం నుంచి ఒత్తిడితో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం 1915 లో లండన్‌లో సామ్రాజ్యవాద ప్రభుత్వానికి ఒక వినతిపత్రం అందజేసింది: 'కాంట్రాక్ట్ కూలీల వలస వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనం ఏమేరకు ఉన్నప్పటికీ, ఆ ప్రశ్న రాజకీయ అంశం ఏమిటం భారత్‌లో బ్రిటిష్ పాలన శ్రేయస్సు తమ మనస్సులో ఉన్నవారు ఎవరైనా దానిని అలక్ష్యం చేయజాలరు.. మధ్యేవాదం, తీవ్ర దృక్పథం ఉన్న భారతీయ రాజకీయ నాయకులు ఈ వ్యవస్థ ఉనికిని బానిసత్వంగా పేర్కొనడానికి వెనుకాడరు.

బ్రిటిష వలసవాద సామ్రాజ్యం దృష్టిలో వారి మొత్తం జాతికి బానిస ముద్ర వేస్తారు.' ఇప్పటి అక్రమ వలసదారుల ప్రతిపత్తి అనేక విధాలుగా 19వ, 20వ శతాబ్దాల కాంట్రాక్ట్ కూలీలకు భిన్నమైనది ఏమీ కాదు. 20వ శతాబ్దపు కాంట్రాక్ట్ కూలీల మునిమనవళ్లు, మనవరాళ్లను భారత మాత విదేశీ ప్రతినిధులుగా భారత్‌లో ఇప్పుడు సన్మానించవచ్చు, కానీ, ఇప్పుడు అక్రమంగా వలస వెళుతున్న భారత మాత పిల్లలు అనేక మంది బ్రిటిష్ ఇండియా నిరుపేదలను బానిసలుగా మార్చినవారి కన్నా భిన్నమైనవారు ఏమీ కాదు. చట్టబద్ధమైన వలసదారులను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధికి దోహదకారులుగా స్వాగతిస్తున్నారు. వారు తమతో మానవ వనరులు లేదా ఆర్థిక మూలధనం తీసుకువస్తుంటారు కనుక వారిని స్వాగతిస్తున్నారు. అక్రమ వలసదారులకు ఆఫర్ చేసేందుకు వారి వేతన కూలీ మాత్రమే ఉంటుంది. వారిద్దరికీ ఆతిథ్య ఆర్థిక వ్యవస్థకు సమకూర్చే సత్తా ఉంటుంది. వారిద్దరు స్థానికులనుంచి ఉద్యోగాలను లాక్కోగలరు. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు చట్టబద్ధమైన వలసను, అక్రమ వలసను వేర్వేరుగా పరిగణిస్తుంటాయి. జనాభా శాస్త్రాలు సాంఘిక దృక్పథాల పాత్రనే పోషిస్తుంటాయి. మరొక వైపు అక్రమ వలసదారులను ఆతిథ్య దేశం, స్వదేశం రెండింటిలో హీనంగా పరిగణిస్తుంటారు. ఆతిథ్య దేశంలో వారిని సంపదగా కాకుండా, ఒక రుణభారంగా చూస్తుంటారు. స్వదేశంలో వారిని సిగ్గుమాలినవారిగా చూస్తుంటారు, వారు దేశానికి అపఖ్యాతి తెచ్చేవారిగా భావించడం అందుకు కారణం. యుఎస్ అధికారులు అక్రమ వలసదారులుగా గుర్తించినవారి సంఖ్యపైన, తిరిగి పంపినవారి సంఖ్యపైన ప్రస్తుతం మీడియా దృష్టి కేంద్రీకరించింది. గత కొవిడ్ అనంతర ఐదు సంవత్సరాల్లో యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ సంస్థ అక్రమంగా యుఎస్‌లోకి ప్రవేశించే యత్నం చేసిన లక్షా 70 వేల మంది భారతీయ వలసదారులను నిర్బంధించింది.

ఈ సందర్భంగా ఆసక్తికరమైనది ఏమిటంటే, అటువంటి అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు బాగా అభివృద్ధి చెందిన గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందినవారని తెలుస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో విదేశాల్లో గుజరాతీలు, పంజాబీలు ఉండడం బంధుత్వాల సాయంతో వలస వెళ్లాలనే మోజుకు, అక్కడ జయప్రదం కావచ్చనే ఆశ ఒక కారణంగా ఉంటున్నది. అయితే, అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తగిన అవకాశాలు లేకపోవడం కూడా అక్రమ వలసదారుల తెగింపునకు దోహదం చేస్తోంది. అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపించిన వార్త భారతీయుల వలసకు గల ద్వంద్వత్వాన్ని సూచిస్తున్నది. భారత ప్రతిభావంతులను, సంపన్నులను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారు, వారు ఆనందంగా దేశం వీడి వెళుతున్నారు. అయితే, భారత్‌లో ఒత్తిడికి లోనవుతున్నవారిని, తెగిస్తున్నవారిని అంతకంతకు నిరాకరిస్తున్నారు, డొనాల్డ్ ట్రంప్ కూడా ఆ అంతరం చూపుతున్నారు. భారత్‌లో తెగిస్తున్నవారికి ద్వారాలు మూసివేస్తూ, ప్రతిభావంతులకు బాహాటంగా అవకాశాలు కల్పించాలని అనుకుంటున్నానని ట్రంప్ చెప్పారు. ఒక వైపు దిక్కుతోచనివారి అక్రమంగా వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, మరొక వైపు సంపన్నులు అధిక సంఖ్యలో విలాస జీవనం అన్వేషణలో భారత్‌ను వీడి వెళుతున్నారు. 'మదుపు ద్వారా' నివాసాన్ని, విదేశీ పౌరసత్వాన్ని సంపాదించే క్లయింట్లకు సాయం చేసే 'ప్రపంచ పౌరుల సంస్థ'గా తనను అభివర్ణించుకునే సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ 2022లో 6500 మంది సంపన్న భారతీయులు, 2024లో 4300 మంది వేతనం లభించే వలసను కోరుకున్నారని వెల్లడించింది. అభివృద్ధి చెందిన అనేక ఆర్థిక వ్యవస్థలు ఒక ధరకు పౌరసత్వాన్ని ఇవ్వజూపుతున్నాయి. అంతకంతకు అధిక సంఖ్యలో భారతీయులు ఆ ధర చెల్లించేందుకు సుముఖంగా ఉంటున్నారు. 2024 ఆగస్టులో పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ సమాధానం ఇస్తూ, 2,25,260 మంది భారతీయులు 2022 లోను, 2,16,219 మంది 2023లోను 'తమ భారతీయ పౌరసత్వాన్ని త్యజించారు' అని వెల్లడించారు. మొత్తంగా 18,80,559 మంది భారతీయులు 2011 -23 కాలంలో తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు.

ఇక చివరగా చూస్తే, సహజ పరిణామంగా ఉన్న సీమాంతర వలసను 20వ శతాబ్దంలో మాత్రమే చట్టవిరుద్ధమైనదిగా పరిగణించారు. జీవనోపాధి, అవకాశాల అన్వేషణలో మనుషులు కాలక్రమేణా తరలివెళ్లారు. 'శ్వేతజాతి అమెరికన్' జనాభాలో అత్యధిక భాగం యూరప్ నిరుపేదలు, నిరాశాజీవులతో కూడుకున్నదే కానీ యూరోపియన్ ఉన్నత వర్గాలు కాదు. యుఎస్‌కు యూరోపియన్ ఉన్నత వర్గాల వలస 20వ శతాబ్దపు పరిణామం. అది యుద్ధాల మధ్య కాలంలో మొదలై, ఆ తరువాత పెరిగింది. అట్లాంటిక్ మీదుగా నౌకల్లో దాటి యుఎస్‌లోకి ప్రవేశించినవారు యూరప్ బడుగు వర్గాలు, నిరాశాజీవులు. మెరుగైన, స్వేచ్ఛాయుత జీవితం కోరుకుంటున్న అటువంటి వ్యక్తులకు ద్వారాలు తెరచిన అమెరికా ఇప్పుడు ప్రపంచంలోని బడుగు వర్గాల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నది. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఈ 'అక్రమ' వలసదారులు తాము నిరాశతో వదలివెళ్లిన సమాజాన్ని ఎలా చూస్తారు? 'అవకాశవాద భూమి'కి వెళ్లి, నామమాత్ర అవకాశాలు కల్పిస్తున్న ప్రదేశానికి తిరిగి రావలసివచ్చిన వారికి జీవితం ఏవిధంగా ఉండబోతోంది? తిరిగి వచ్చినవారి పట్ల, వెనుకకు పంపినవారి పట్ల మనం ఏవిధంగా స్పందిస్తాం? పిఐఒ, ఎన్ఆర్ఐ, రిసి సునాక్‌లు, సత్యనాదెళ్లలు, అజయ్ బంగాలకు ఎంతో గౌరవంగా, ఆడంబరంగా స్వదేశంలో స్వాగతం లభించిం ది. ఇతర ప్రవాసులను మనం ఎలా స్వీకరించాలి?

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

మొదటి పేజీ తరువాయి

అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా జరగాలని, విధి నిర్వహణలో పర్మనెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలంటూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు పలు సూచనలు చేశారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. అందుకు జిల్లాల వారిగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలి. ప్రతి రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలి. రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ప్రాంతాల వారిగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా వ్యవస్థ ఏర్పడాలి. సమస్య తలెత్తినప్పుడు వెంటనే పరిష్కారం జరగాలి. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించిన సీఎం నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులు జరగాలి. ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలి. ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ ,హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాక్షస "కబ్జాలకు" రాచ"మర్యాదలు

మొదటి పేజీ తరువాయి

ఏమైపోవాలన్నారు. ప్రైవేట్ వ్యక్తులను పగబడుతూ కబ్జాల నిర్వహిస్తున్న భూకబ్జా రౌడీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని ఆవేదన చెందారు. ప్రతి అంశాన్ని సూక్ష్మ కోణంలో పరిశీలిస్తూ పరీక్షిస్తూ ముందుకు దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూకబ్జాదారులను అణిచివేయడంలో రెప్పపాటు చర్యలు తీసుకోకపోవడం వెనకాల తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తపరుస్తున్నారన్నారు. కబ్జాల పాలవుతున్న భూములన్నీ చదువురాని భూకబ్జాదారుల చేతుల్లో బంధీలుగా చేరిపోతున్నాయన్నారు. నేటికి రెవెన్యూ శాఖలో ఎమ్మార్వో కార్యాలయాలు ధరణిని అడ్డం పెట్టుకొని స్లాట్స్ బుక్ అవుతున్నాయంటూ ధరణి పేరున రిజిస్ట్రేషన్ చేస్తుండడం నేరాలు-ఘోరాలను మించిన ప్రక్రియగా భావించాల్సి ఉందన్నారు. అవివేకుల కన్నా అధ్వానంగా కబ్జాదారులకు సహకరిస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికారులైతే మరొక అడుగు ముందుకేసి దొంగ, తప్పుడు రిజిస్ట్రేషన్స్ చేసి చేతులెత్తేస్తూ కబ్జా భూములకు ప్రత్యక్ష సాక్షాదారులుగా నిలుస్తున్నారన్నారు. మున్సిపల్ కార్యాలయాలైతే ముదిరిపోయిన వ్యవస్థల్లా తయారై పాత టీఎస్ బి పాస్ చట్టాన్ని అనుసరిస్తూ భవన నిర్మాణాల అనుమతులను మంజూరు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. ఏ శాఖల అధికారులైన కబ్జాదారులకు దండిగా సహకరిస్తూ సవరణ అనేసరికి చేతులెత్తేస్తుండడం మూర్ఖాతి మూర్ఖమైన పనుల్లాంటివన్నారు. దినదినానికి విస్తరిస్తున్న భూకబ్జాల పర్వాన్ని అడ్డుకోవడంలో హైడ్రా మినహా తెలంగాణ రాష్ట్రం పూర్తిగా విఫలమైందని గంటాపదంగా చెప్పారు. కబ్జాదారులను కట్టడి చేయడంలో ప్రభుత్వ అధికారుల ప్రయత్నాలు పనికిరాని పన్నాగాలుగా మారిపోయి పేరుకు మించిన సహాయం అందిస్తూ చౌక బేరాలతో సరిపెట్టుకుంటున్నారన్నారు. సంతలో కిరాణం సరుకులను కొనుగోలు చేసినంత సులువుగా అధికారులను మేనేజ్ చేయడంలో భూకబ్జాదారులకు పెట్టింది పేరుగా తెలంగాణ రాష్ట్రం తయారయిందన్నారు. కబ్జాల మూలాలను, కబ్జాలో దొంగ పత్రాలను, కబ్జాలకు పూనుకుంటున్న ముఠాలను కఠినంగా శిక్షించడంలో ఇటు ప్రభుత్వం అటు అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రధాన ప్రాంతాలలో నైతే నాయకులే భూకబ్జాదారులతో కబ్జాలు నిర్వహిస్తున్నారని దానికి తోడుగా భూ కబ్జాదారులకు అడ్డొస్తున్న వాళ్లపై పోలీసులతో దాడులు చేయిస్తూ వాళ్లకు రక్షకులుగా భద్రత కల్పిస్తున్నట్లు కబ్జాలు జరుగుతున్న ప్రతిచోట అదే సందేశం బలపరచబడుతుందన్నారు. బిక్కుబిక్కుమంటున్న సామాన్యులు భూకబ్జాల బాధితులుగా మారిపోయి ఇటు పోలీసులు అటు రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు అందరూ ఏకమై కలిసికట్టుగా, పకడ్బందీగా కబ్జాదారులకు సహకరిస్తున్న తీరుపట్ల సామాన్యులు నిస్సహాయులై కన్నీరు మున్నీరవుతూ చేసేదేమీ లేక మనోవేదనతో ఆవేదన చెందడాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న భూకబ్జాల పర్వాన్ని అంతం చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడిన కబ్జా రాయులు ఖతర్నాక్ గా తయారై రాష్ట్రాన్ని పాలించే పాలకులుగా చలామణయ్యే అవకాశాలున్నాయన్నారు. రాజకీయ పార్టీల కనుసందుల్లో కబ్జాలు జరుగుతుంటే అధికారులు, నాయకులు మౌనంగా ఉంటూ మైమరపించే సహకారాన్ని అందిస్తున్నారన్నారు. పేదల భూములను లాక్కుంటున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పేదవాళ్లపై కఠినాతి కఠినమైన క్రిమినల్ కేసులు నిర్వహిస్తూ భూకబ్జాదారుల మెప్పుకోసం భూకబ్జాదారులు ఇచ్చే డబ్బుల కోసం ఎంత హీనంగా ఎదురుచూస్తున్నారో కబ్జాలు జరుగుతున్న పరిస్థితులు వివరించగలవన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్న క్రమంలో ఎక్కడో ఒకచోట భూకబ్జాదారుల అణిచివేతను కొంతైనా మనసులో పెట్టుకొని ఆ వైపుగా ప్రభుత్వ అధికారులను ప్రభుత్వ శాఖలను ఆయత్తపరిచి సామాన్య ప్రజల భూములకు, సామాన్య ప్రజలకు రక్షకులుగా నిలవాలని కోరినారు.



# మహనీయుల చిహ్నంతో మహనీయునికి అభివాదం

**పద్మశ్రీ మందకృష్ణను తన నివాసంలో ఘనంగా సన్మానించిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ.**

**ఎస్సీ వర్గీకరణ అమలులో నిరంతర పోరాటాలు మందకృష్ణతోనే సాధ్యమయ్యాయి.**

**కుటుంబ నేపథ్యంలో బంధుప్రీతిని కనపరిచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**భీమ్ మండేలా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

హైద్రాబాద్ నాచారంలోని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ కుమారుడు భీమ్ మండేలా



జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడగా పుట్టినరోజు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ఆహ్వానితులైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సామాజికవేత్త డాక్టర్ పృథ్వి రాజ్ లు జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారున్ని ఆశీర్వదించారు. కుటుంబ నేపథ్యాన్ని బంధుప్రీతిని కనపరచిన మందకృష్ణ మాదిగ జై భీమ్ సంస్థ వర్గీకరణ కోసం కట్టుబడి సమాజాన్ని ప్రభుత్వాన్ని చైతన్య పరచడం పట్ల మనస్ఫూర్తిగా అభినందించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు, డాక్టర్ పృథ్వీరాజ్ కు మహనీయుల చిత్రపటాలను అందించి శాలువాలు కప్పి సత్కరించారు. ఇరువురి మధ్య జరిగిన సంభాషణలో రాష్ట్రంలో జరుగుతున్న ప్రధాన పరిణామాల పట్ల సుదీర్ఘంగా చర్చ జరిగిందని డాక్టర్ బరిగెల శివ వివరించారు. మందకృష్ణ మాదిగ లాంటి నిబద్ధత కలిగిన ఉద్యమ నేత తన కుమారుడ్ని ఆశీర్వదించడం పట్ల సతీసమేతంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రం బాగుండాలంటే సబ్బండ జాతులు అభివృద్ధి చెందాలని ఏకైక లక్ష్యంతో



వర్గీకరణ అమలుపరిచే వరకు రాజీలేని పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ ఉద్యమానికి కేంద్ర బిందువుగా పోరాటాలకు ప్రతిరూప చిహ్నంగా చరిత్రలో నిలిచిపోతాడని అభివర్ణించారు. వర్గీకరణ కులాల వారి శాతాలను జనాభా లెక్కల ఆధారంగా ప్రభుత్వమే అందించి 18 నుండి 20 శాతానికి పెంచి ఎస్సీ కమ్యూనిటీలోని అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంభాషించుకున్నట్లు వివరించారు.

# రాజకీయం అనేది సేవా? లేక ఉద్యోగమా?

**సేవ అయితే మీకు జీతం ఎందుకు? పెన్షన్ ఎందుకు?**


**ఉద్యోగం అయితే మీకు పరీక్షలేవి? విద్యార్హతలేవి?**

**డాక్టర్, బరిగెల శివ**

**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

గతంలో లో రాజకీయం మంటే స్వలాభాపేక్ష లేకుండా ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడం అని నిర్వచనం ఉండేది. అందుకోసం ఎంతో మంది తమ సొంత ఆస్తులను కూడా ప్రజాసేవ కోసం త్యాగం చేసేవారు. ప్రజలు కూడా అలాంటి వారిని గుర్తించి గౌరవించేవారు. ఇప్పుడు వాటి విలువలు రోజురోజుకు పడిపోయి రాజకీయ వ్యవస్థ దిగజారి పోయింది. సేవాభావం కాదుకదా? కనీసం తనను ఎన్నుకొన్న ఓటర్లను గౌరవించే సాంప్రదాయం కూడా కనిపించడం లేదు. ఏ సమస్యలు పరిష్కరించడానికి, ఏ అభివృద్ధిని చేయడానికి తనను ఎన్నుకొన్నారు అన్న స్పృహ కూడా లేకుండా కేవలం వ్యక్తిగత అభివృద్ధి కోసం మాత్రమే పనిచేస్తున్నారు, తనకోసమే కాదు తన వారసుల్ని కూడా రాజకీయాలలోకి తీసుకొస్తూ వారికి రాజకీయ ఉపాధి కల్పిస్తున్నారు. రీల్ ప్రగతి మాత్రమే చూపిస్తూ ఇదే రియల్ ప్రగతి అని కన్ను కప్పుతున్నారు. అభివృద్ధి పేరుతో ఉచిత పథకాలు పెట్టి ప్రజల్ని ఆ పథకాలకు బానిసలుగా చేసి సమస్యల గురుంచి మాట్లాడే అవకాశం లేకుండా చేస్తున్నారు.



# ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నాణ్యతతో నిర్మించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మాణం పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, మెటీరియల్ ఏమి వాడుతున్నారు, క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు, ఏ బ్రిక్స్ వాడుతున్నారు, తదితర వివరాలను హౌసింగ్ అధికారి రాజేందర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సదానందం, ఎంపీడీఓ అనిల్ కుమార్, ఎంఈఓ రాంధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని అధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్స్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడానికి గల కారణాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి నుంచి హనుమకొండకు హాస్టల్స్ ను మార్చిన విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటి విషయమై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులు అందించే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. హాస్టల్స్ ను తిరిగి తీసుకువచ్చే విషయమై పరిశీలన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**







కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల మైదానం, వంటగది, స్టోర్ రూమ్, మెడికల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. వాటి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులతో సిలబస్ పూర్తయిందా, ఎలా చదువుతున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఫలితాల్లో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో రూ. 7.50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, తుది దశకు చేరుకున్న పనులను పరిశీలించినట్లు చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నుండి మంజూరైన నిధులతో విద్యుత్తు, హైమాస్ట్ లైట్లు, తదితర వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నుండి రూ. 25 లక్షలతో అప్రోచ్ రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. కేజీబీవీ లోని ల్యాబ్స్, లైబ్రరీ, స్పోర్ట్స్, ఇతర మౌలిక వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అదనంగా కావలసిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం బాగుందని పేర్కొన్నారు. పాఠశాలలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లయితే నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులను చేయించనున్నట్లు పేర్కొన్నారు. రెగ్యులర్ గా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వచ్చిన హెల్త్ కార్డులను పరిశీలించి వైద్య పరీక్షలను నిర్వహించడం తోపాటు మందులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్పర్సన్ పవిత్ర, తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ అనిల్ కుమార్, ఎంఈఓ రాందన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి, కోఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిది

**తెలంగాణలో రామ రాజ్యం పేరుతో రావణ రాజ్యం చేస్తామంటే తీవ్ర చర్యలు**

**ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మాన్ని ఆచరించే ప్రజల్లో ఎవరి నమ్మకాలు వారివి**

**జీవిత పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీ రాముని జీవన విధానానికి ఈ చర్యలు విరుద్ధం**

**దుండగుల దాడిలో గాయపడి నిర్వేదంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ ను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ**

**రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారి పై చట్ట పరంగా తీవ్ర చర్యలకు ఆదేశం**

**ఇలాంటి ఘటన పట్ల తెలంగాణ సమాజం శాఖలుగా చీలిపోయి భావోద్వేగాలకు లోను కాకుండా సంయమనం పాటించాలని పిలుపు**






**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హిందూధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిదని, అదే హిందూ ధర్మం గొప్పతనమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. రామరాజ్యం పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తూ రావణ రాజ్యం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని మంత్రి స్పష్టం చేశారు. కొందరు దుండగుల దాడిలో గాయపడి తీవ్ర విచారంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ తో పాటు వారి తండ్రి సౌందర రాజన్ ను మంత్రి సురేఖ వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి అన్నివేళలా అండగా వుంటుందని మంత్రి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. సీఎస్ రంగరాజన్ పై జరిగిన దాడిని మంత్రి సురేఖ తీవ్రంగా ఖండించారు. సంఘవ్యతిరేక శక్తులు తమ స్వప్రయోజనాల కోసం రాముని పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రశాంతంగా సాగుతున్న తెలంగాణ సమాజాన్ని అశాంతికి గురిచేసే చర్యలను ఉక్కుపాదంతో అణచివేస్తామని తేల్చి చెప్పారు. ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మంలో ఎవరి నమ్మకాలు వారివని, తమ నమ్మకాలను ఇతరుల పై రుద్దడం వారి స్వేచ్ఛను హరించడమేనని మంత్రి అన్నారు. తన జీవిత పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీరాముని పేరుతో హింసకు పాల్పడటం విచారకరమని అన్నారు. ఈ దాడికి కారకులైన వారిని చట్టబద్ధంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు. భవిష్యత్ లో ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలుంటాయని మంత్రి సురేఖ హెచ్చరించారు.

# జాతీయ షూటింగ్ క్రీడల్లో ఏఎస్ఐ సువర్ణకు కాంస్య పతకం



**వరంగల్ జై, భీమ్ క్రైమ్ న్యూస్**

జాతీయ షూటింగ్ క్రీడల్లో ఛాంపియన్ షిప్ పోటీల్లో మహిళా ఏఎస్ఐ సువర్ణ కాంస్య పతకాన్ని సాధించింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సువర్ణ గత డిసెంబర్ 15 తేది నుండి 31తేది వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లో నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జరిగిన 67 జాతీయ షూటింగ్ క్రీడల ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొన్న సువర్ణ 50 మీటర్లు ప్రోన్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ పోటీల్లో అంతర్జాతీయ క్రీడాకారులతో పోటీపడిన సువర్ణ 600 లకు 581 పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసి సువర్ణను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలి

**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లాలో ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం కలెక్టరేట్లో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, అలాగే వ్యాపారాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, ఆహార పదార్థాలతో వ్యాపారాలు చేసేవారు నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఆహార భదత నిబంధనల గురించి ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైనది తయారు చేసి విద్యార్థులకు అందించాలని, తప్పనిసరిగా ఉపాధ్యాయులు భోజనం చేసి ఆహార నాణ్యతను పరీక్షించాలని చెప్పారు. అంగన్వాడీల్లో, అందించే పౌష్టికాహారం, పాలు, గుడ్లు తదితరవి, ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఆహార వ్యాపారం చేసే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఎస్ డిఓ కిష్టయ్య, జిల్లా పరిశ్రమల అధికారి సాలమాన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో నూతన అధికారులను నియమిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ వివిధ కార్యాలయాలకు నూతన పరిపాలన అధికారులను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, వీరిలో ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య టి. మనోహర్, ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య సి.జే. శ్రీలత, ఆచార్య ఎం. శ్రీనివాస్, డాక్టర్ కే. మమత, డాక్టర్ కే. అయిలయ్య ఉన్నారు. ఆచార్య సురేష్ లాల్ కు దూర విద్య కేంద్ర సంచాలకులు గా, ఆచార్య టి. మనోహర్ కు కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ గా, ఆచార్య పి. వరలక్ష్మి కి కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ గా, ఆచార్య సి.జే. శ్రీలతకు అడ్మిషన్ ల డైరెక్టర్ గా, డాక్టర్ కే. మమత కు కాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గా, డాక్టర్ కే. అయిలయ్య కు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ ల డైరెక్టర్ గా, ఆచార్య ఎం. శ్రీనివాస్ ను లీగల్, ఆర్.టి.ఐ. సెల్ ల అండ్ ఎస్టేట్ డైరెక్టర్ గా ఇస్తూ ఉత్తర్వులు అందచేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వారిని అబినందించారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# డిజిటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి లో భూసర్వే...**
**కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి కొనసాగుతున్న సర్వే**
**సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఖాజీపేటలోని సెయింట్ గ్యాబ్రి యల్ మైదానంలో సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా 'నక్ష' పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2-డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారని దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాలలో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హై టెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి ఆఆకాంక్షలు, రేఖాంశాలను నమోదు జరుగుతుందని, దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందని టైటిల్ యజమానులు (హక్కు దారులు) ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చునని మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యం (థీమ్)గా కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి ఈ సర్వే కొనసాగుతుందని వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని నేటి (మంగళవారం)లోగా సర్వే పూర్తి చేస్తారని వారం రోజుల తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను (ఇమేజెస్) అందజేస్తారని, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం హెలికాప్టర్ లో అమర్చిన సర్వే సంబంధిత పరికరాలు వాటి పనితీరును గురించి కలెక్టర్ సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంపు ప్రారంభించిన వీసీ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం అద్వర్యం లో "రెడ్ రిబ్బన్ క్లబ్"లు ప్రారంభిస్తునట్టు జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, ఇందులో భాగంగా విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ఫిబ్రవరి 11 వ తేది ఉదయం 10.00 గంటలకు ఎచ్.ఐ.వి అండ్ ఎస్.టి.ఐ పై జిల్లా స్థాయి అవగాహనా ప్రోగ్రాం నిర్వహిస్తునట్టు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిదిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఈ కార్యక్రమానికి స్పీకర్ లుగా హైదరాబాద్ నుంచి జి.రమేష్, వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మానేజర్ స్వప్న మధురి, హైదరాబాద్ నుంచి పి. భవాని పాల్గొంటారని ఆచార్య ఈసం నారాయణ తెలిపారు.

## వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్‌గా పర్లపల్లి శ్రీశైలం నియామకం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్‌గా పర్లపల్లి శ్రీశైలం నియామకం. ఈ నియామకం సందర్భంగా పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధాన కర్తగా,వారధిగా ఉంటూ ప్రజల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తానని, ఈ మధ్యకాలంలో వినియోగదారుల దగ్గర నుండి అనేక విధాలుగా వ్యాపారస్తులు దోపిడీ చేస్తున్నారు అలాంటి సమస్యలను నివారించేందుకు చర్యలు తీసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ప్రజల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ మధ్యకాలంలో అనేక విధాలైన విషతుల్యత ఆహారం తింటూ ప్రజల ప్రాణాల మీదికి తెస్తున్నారు. అలాంటి రెస్టారెంట్స్, హోటల్స్ లో ఆహారాన్ని విషతుల్యతే కాకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూళ్లలో, కళాశాలలో ఫీజుల పేరుట సామాన్య ప్రజల దగ్గర నుండి దోపిడీ చేస్తున్నారు వీరిని కూడా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాను. దళారుల దోపిడి వ్యవస్థ నుండి ప్రజల యొక్క హక్కులను కాపాడేందుకు నిరంతరం పనిచేస్తానని పర్లపల్లి శ్రీశైలం హామీ ఇవ్వడం జరిగింది. ఈ నా నియామకానికి సహకరించినటువంటి డాక్టర్ శ్రీకాంత్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణలో భారీగా విద్యుత్ వినియోగం

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అనుగుణంగా సరఫరా చేస్తున్న తెలంగాణ విద్యుత్ సంస్థలు**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



16000 మెగావాట్లకు చేరువలో విద్యుత్ డిమాండ్. వేసవి మరియు యాసంగి పంటల ప్రభావంతో రాష్ట్రంలో భారీగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్. గతేడాది మార్చిలో వచ్చిన అత్యధిక డిమాండ్లు ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఎదుర్కొంటున్న తెలంగాణ విద్యుత్ సంస్థలు గత ఏడాది మార్చిలో ఏర్పడిన రికార్డు స్థాయి అత్యధిక డిమాండ్ 15623 మెగావాట్లు.ఈనెల 7వ తారీఖున ఎదుర్కొన్న అత్యధిక డిమాండ్ 15920 మెగా వాట్లు.ఎలాంటి సమస్య లేకుండానాణ్యమైన విద్యుత్ అందిస్తున్న పంపిణీ సంస్థలు డిమాండు ఎంతగా పెరిగిన దానికి తగ్గట్టుగా సరఫరా అందిస్తాం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రానున్న రోజుల్లో మరింతగా డిమాండ్ పెరుగనున్న నేపథ్యంలో రేపు విద్యుత్ సంస్థల అధికారులతో రివ్యూ నిర్వహించనున్న ఉప ముఖ్యమంత్రి.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఓటు అడిగే హక్కే లేదు

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో కొండా సురేఖ**
**మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు, పొన్నం, జూపల్లితో ర్యాలీలో పాల్గొన మంత్రి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో సోమవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు జిల్లా ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డితో పాటు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో జీవన్ రెడ్డిని గెలిస్తే పట్టభద్రుల గొంతుకగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ అభ్యర్థి నరేందర్ రెడ్డి కూడా అదే మాదిరిగా పని చేస్తారని భరోసానిచ్చారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల కోసం కృషి చేస్తారని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకువచ్చామని సురేఖ విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, వచ్చే సంవత్సరం 2 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాము అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్ , రైతు భరోసా, రైతు రుణ మాఫీ 500 గ్యాస్ సిలిండర్ ను అమలు చేశామని చెప్పారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

### నమీబియా జాతిపిత సామ్ నుజోమా మృతి

విండ్‌హెూక్ : నమీబియా జాతిపిత సామ్ నుజోమా (95) మరణించారు. విండ్‌హెూక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం రాత్రి మర ణించినట్లు ప్రస్తుత నమీబియా అధ్యక్షుడు నాంగోలో మ్బుంబా ఆదివారం ప్రకటించారు. జర్మనీ సుదీర్ఘ వలసపాలన, దక్షిణాఫ్రికా నుండి స్వాతంత్ర్యం కోసం యుద్ధం తర్వాత దేశాన్ని ప్రజాస్వామ్యం, స్థిరత్వం వైపు నడిపించేందుకు తీవ్రంగా కృషి చేశారు. 15 ఏళ్ల పాటు నమీబియా మొదటి అధ్యక్షుడిగా పనిచేశారు. దక్షిణాఫ్రికాకు చెందిన నెల్సన్ మండేలా, జింబాబ్వేకు చెందిన రాబర్ట్ ముగాబే, జాంబియాకు చెందిన కెన్నెత్ కౌండా, మొజాంబిక్‌కు చెంన సమోరా మాచెల్‌ల మాదిరిగానే వలసవాద, తెల్లజాతీయుల పాలన నుండి తమ దేశాలకు స్వాతంత్ర్యం తెప్పించిన ఆఫ్రికన్ నేతల్లో సామ్‌నుజోమా చివరివారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పెండింగ్ జీతాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాం




**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సోమవారం సూపెరడెంట్ వీరరెడ్డీకి (టియుసిసి) ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదనీ అన్నారు. పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేకసార్లు అధికారులకు, కాంట్రక్టర్ కు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదనీ విమర్శించారు. హైదరాబాద్ లోని డిఎంఈ గారికి కూడా పిర్యాదు చేసిన ఇప్పటి వరకు పెండింగ్ జీతాలు ఇవ్వలేదనీ అన్నారు. పెండింగ్ జీతాల కోసం తప్పనిసరి పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని అన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 అండర్ సెక్షన్ 22(1) ప్రకారము తేది: 24-02-202రోజు వరకు పిలిచి చర్చలు జరుపగలరని కోరుచున్నాము. చర్చలు జరిపి పెండింగ్ జీతాలు విడుదల చేయకుంటే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్తాం. దానికి పూర్తి బాధ్యత కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపెరడెంట్ మరియు ఏజిల్ సంస్థ యాజమాన్యం అని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, కార్యదర్శి టి. కళావతి, నాయకులు రాజు, నరేష్ మరో 10 మంది కార్మికులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ఎమ్మార్వోపై కలెక్టర్‌కి ఫిర్యాదు

**నివాస గృహాలను కూలగొట్టే కుట్ర పన్నిన ఎమ్మార్వో**
**విచారణ లేకుండా తప్పుడు పాస్బుక్ మంజూరు చేశాడు**
**వివాస్పాద ఎమ్మార్వో సురేష్ కుమార్ పై పలు అభియోగాలు కలవు**
**ప్రజలను వేధించడం సారుకు వెన్నతో పెట్టిన విద్య**
**పట్టా పాస్ పుస్తకం జారీ చేసిన విధానంలో ఇండ్లు అని రాసి రైతు భరోసాకు ఎంపిక చేసాడు**
**ప్రజలను వేధిస్తే సారుకు జరిగే ఉపయోగం పెద్ద మొత్తంలో లభిస్తుందా?**
**కార్యాలయంలో తప్పుచేసి పై అధికారులపై నేడుతున్నాడు..**
**సామాన్యమైన బడుగు జీవులను పోలీస్ స్టేషన్లో పెట్టించి వేధిస్తున్నాడు.**
**సీఎం సార్ గీ ఎమ్మార్వో పై చర్యలు తీసుకోండి**




**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

అధికారం పేద ప్రజల నడ్డి విరగొడుతుంది అనడానికి ముఖ్య ఆదర్శం కమలాపూర్ ఎమ్మార్వో సురేష్ కుమార్ అని శ్రీరాములపల్లి గ్రామస్తులు తలబాదుకుంటూ చెబుతున్నారు. 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న భూమిలో ఇల్లు నిర్మించుకొని బ్రతుకు కొనసాగిస్తున్న వాళ్లపై ఎమ్మార్వో ప్రణాళికా బద్దంగా మాజీ సర్పంచ్ చిలువేరు శ్రీనివాస్ తో మమేకమై తప్పుడు పాస్ పుస్తకాన్ని సిద్ధపరిచి ఇవ్వడమే కాకుండా పట్టా ఖాతా నెంబర్ 60834 ఆధారంగా దివి 26.09.2024 రోజున మంజూరు చేయబడ్డ పాస్ పుస్తకంలో రిమార్క్స్ కాలంలో ఇండ్లు అని పొందుపరచడమే కాకుండా విచారణ లేకుండా ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్ చేశామని గ్రామస్తులను బెదిరిస్తూ ఉన్నతాధికారుల పేర్లు ఉచ్చరిస్తూ ఆధారాలను కనుమరుకు చేయడమే కాకుండా రెవెన్యూ వ్యవస్థ పరువును బజారునకీడుస్తున్నాడు. ఆర్డిఓ పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు వేదన పడుతున్నారు. సిహెచ్ శ్రీనివాస్ స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామస్తులపై ఫిర్యాదు చేసి మానసికంగా శారీరకంగా ఆర్థికంగా వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తూ ఉండడాన్ని తట్టుకోలేని గ్రామస్తులు సోమవారం ఎమ్మార్వో, సిహెచ్ శ్రీనివాస్ పై కఠినమైన చర్యలు తీసుకొని రక్షణ కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వారి గోడు వినిపించుకొని వినతి పత్రం ఇచ్చారు. తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజల సమక్షంలో ఆర్డీవోకు ఫోన్ చేసి ప్రజలకు జరుగుతున్న ఇబ్బందుల పట్ల సమగ్ర విచారణ నివేదికను సిద్ధపరిచి తక్షణమే సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. దానితోపాటు పాస్ బుక్ ను తక్షణమే బ్లాక్ లో పెట్టిస్తూ తదుపరి విచారణ తదనంతరం పాస్బుక్ ను రద్దుపరిచి గ్రామస్తులకు స్థానిక నివాస దారులకు మేలు చేస్తానని హామీ ఇవ్వడంతో కలెక్టర్ పై గౌరవంతో స్థానికులు మనోధైర్యం తెచ్చుకొని వెనుదిరిగారు. సోమవారం గ్రీవెన్స్ లేనప్పటికీ కలెక్టర్ ప్రావిణ్య శ్రీరాములపల్లి గ్రామస్తులకు జరిగిన అన్యాయం పట్ల ప్రత్యేకంగా స్పందించిన తీరుపట్ల మండలంలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్వో చేయుచున్న ఆగడాలపై ప్రభుత్వ పెద్దలు విజిలెన్స్ సమగ్ర విచారణకు ఆదేశించి కఠినాతి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ పెద్దలను కోరుచున్నారు.

# "కలం" కొమ్ము కాయదు

**సమస్యలపరంగా పోరాడుతుంది**
**అవమానాలను తట్టుకుంటుంది**
**ప్రత్యక్ష దాడులకు తలొగ్గదు**
**దాడులను ఎదుర్కొంటుంది సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది**
**జర్నలిస్టులను అవమాన పరుస్తున్న చిల్లర వెదవలు**
**మనిషికి కులమైన ఉండాలి గుణమైన ఉండాలి ఈ రెండు లేకపోతే వాడు మనిషి కాదు**
**ఎంగిలి "ఇస్తారా"కులు ఏరుకుతినే బుద్ధి ఇంకెప్పుడు మారుతుంది**
**పైస జీతం లేకుండా సమాజాన్ని మేలుకొలుపుతున్నాం**
**పందికొక్కుల ప్రభుత్వ సొమ్మును పక్కనేసుకున్న పరువు లేని వెధవలకు ఏం తెలుస్తుంది**
**కన్నతల్లి లాంటి వ్యవస్థలను కాలరాస్తున్న సిగ్గుమాలిన సన్నాసులు**
**కలం జోలికి వస్తే ఊరుకునేది లేదు**
**త్వరలో అవినీతి,అక్రమార్కులపై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడబోతున్నాం**
**డాక్టర్ బరిగెల శివ**



హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

జర్నలిజంపై జరుగుతున్న దాడులను కండిస్తూ డాక్టర్ బరిగెల శివ క్రింది విధంగా స్పందించారు. జర్నలిజమే మా ఆయుధం జర్నలిజమే మా ఆదర్శం జర్నలిజమే మా ఆయువు జర్నలిజమే మా ఊపిరి జర్నలిజమే మా నిజాయితీ సమాజారక్షణే మా లక్ష్యం అవినీతిని అక్రమాలను అంతం చేయడమే మా ధ్యేయం పోరాటంలో మాకు మేమే సాటి నిజాయితీలో మాకు ఎవరూ లేరు పోటీ సాటివారికి మేలు చేయడంలో "కలం"కున్న పొగరు ప్రపంచంలో దేనికి లేదు.కలం ముందు ప్రభుత్వాలే తలొగ్గుతాయి.మంచి చేసే వారిని మెచ్చుకోవడం చెడు తల పెడుతున్న వారిని తొక్కిపడేయడం జర్నలిజం ప్రధాన లక్ష్యం.ఎంత నిజాయితీగా బతికిన అవమానిస్తాం,నిందిస్తాం, దాడులు చేయిస్తాం అపనిందలపాలు చేస్తాం బూతులు తిడుదాం సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో ఇష్టం వచ్చినట్లు జర్నలిజం అనే కలాన్ని అణిచివేస్తాం అవమాన పరుస్తాం అంటూ ప్రవర్తిస్తే చూసుకుంటూ చేతులు ముడుచుకొని కూర్చోవడానికి మీలా అక్కరకురాని బ్రతుకు బ్రతికే వ్యక్తులం కాదు 365 రోజులలో అన్ని మీ రోజులైనప్పటికీ కలం రోజు ఒక్కరోజు ఐతే చాలు జీవితంలో దేనికి పనికి రాకుండా చేయగలమన్న సంగతిని కలం జోలికి వస్తున్న మూరు?లు పసిగట్టాలి. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో షేర్ చేయబడుతున్న వార్తల పోస్టులపై ట్యాగ్ లు చేస్తూ జర్నలిస్టులను అవమానకరంగా, అవహేళనకరంగా అందరి ముందు అవమాన పరుస్తూ గొప్పోళ్ళమనుకోవడం చెత్తగాళ్ల పనిగా మారింది.గతంలో అధికార పదవులలో కొనసాగి అధికారాన్ని అడ్డం పెట్టుకొని కన్నతల్లి లాంటి వ్యవస్తే కన్నీరు పెట్టేవిధంగా అవినీతికి పాల్పడిన అడ్డమైన గాడిదలు కూడా జర్నలిస్తులపై నీతులు వళ్ళించే స్థాయికి ఎదిగామని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ విర్రవీగుతున్న వెధవలందరూ పదిరోజులు జర్నలిజం వృత్తిలోని కష్టాలను నిజాయితీగా అనుభవించి ఎదుర్కొంటే అసలు విశ్వరూపం బయటపడుతుంది. చదువుకున్న మేధావులమని సమాజంలో చెలామణి అవుతూ చెత్తగాళ్లకన్నా హీనంగా ప్రవర్తించడమనేది వాళ్ళ విజ్ఞతకే ఒదిలేయాలి.అసెహేతుకమైన పదజాలంతో జర్నలిస్టులను అవమాన పరుస్తున్న చిల్లర వెదవలు..జర్నలిస్టులపై ప్రత్యక్షంగా గాని,పరోక్షంగా గాని, ఆర్థికంగా,శారీరకంగా, మానసికంగా దాడులకు పూనుకున్నట్లయితే చెప్పులతో తన్నడం ఖాయమని జర్నలిస్టు "కలం "సమాజం హెచ్చరిస్తుంది. మర్యాద అనేది ఇచ్చి పుచ్చుకోవాలి కానీ మదమెక్కిన తప్పులన్నీ చేసి మర్యాద పరులమని సమాజంలో నీతులు వల్లిస్తే ఎంగిలిస్తారాకులు ఏరుకుతినే మనుషులు వింటారేమోగాని నిజాయితీపరులు ససేమీరా వినరన్న సంగతి మరచిపోవద్దు జర్నలిజం అనేది కత్తి మీద సాములాంటిది.ఎవ్వనికీ భయపడకుండా నిజాన్ని నిర్భయంగా సమాజానికి సందేశాన్ని చేరవేయడంలో ప్రాణాల కైనా తెగిస్తున్నారు తప్ప అవినీతి అక్రమాలకు ఏమాత్రం అవకాశాలు ఇవ్వడం లేదు అధికారి అనేవాడు నిజాయితీ నిబద్ధతను విడమరిచి అవినీతి అక్రమాలకు పాల్పడితే వ్యవస్థను చక్కబెట్టే క్రమంలో ఉన్నతాధికారులైన మౌనం కోరుకుంటారేమోగాని జర్నలిస్టులు మాత్రం చీల్చి చెండాడుతారన్న సంగతి అవినీతి అక్రమార్కులు మరచిపోవద్దు.సమాజ హితవు కోరుతూ అధికారానికి విలువ నిచ్చే అధికారులు వ్యవస్థ పట్ల చూపిస్తున్న నిబద్ధతను,కఠొరశ్రమను జర్నలిస్టులు ఉన్నత స్థాయిలో గౌరవిస్తారన్న సంగతిని ఎప్పుడూ మరచిపోకూడదు.లంగా పనులలో లఫంగి వెధవల్ల మూర?ంగా ప్రవర్తిస్తున్న ఒక్కరిద్దరు మేధావులు గత కొంతకాలంగా జర్నలిస్టులపై వాట్సప్ గ్రూపులలో ఒళ్ళు బలిసి కొవ్వెక్కి,మదమచ్చి తప్పుడు మెసేజ్లు పెడుతున్నారు. కాలం చాలా పరిపూర్ణమైనదన్న సంగతిని మరచిపోయి శునకాల కన్నా హీనంగా ప్రవర్తిస్తే అదే స్థాయిలో తిరిగి సమాధానం ఇవ్వడానికి జర్నలిస్టుల దగ్గర 100శాతం పైపెచ్చు పరిజ్ఞాన శక్తులు ఉంటాయని మరచిపోకూడదు. సమాజాన్ని మేలుకొలిపే వార్తలు రాయడం జర్నలిస్టుల హక్కు అదేవిధంగా సమాజాన్ని నాశనం చేసే వ్యక్తులను ఎంతటి వారినైనా సమాజం ముందు ఆధారాలతో సహా దోషులుగా నిలబెట్టడం కూడా జర్నలిస్టుల హక్కు.బాధ్యతలు నిర్వహించుటలో ఎక్కడ తలొగ్గని జర్నలిస్టుల పట్ల వికృత బుద్ధితో రెచ్చిపోతే ఇంతకన్నా తీవ్రత పదజాలంతో ప్రతి దాడులు నిర్వహించాల్సి వస్తుంది. ఉన్నతాధికారులారా తస్మాత్ జాగ్రత్త జర్నలిస్టులపై ఉన్నతాధికారులపై ప్రభుత్వాలపై అసత్యపు ప్రచారాలతో మెసేజ్లు సంధిస్తున్న బ్రోకర్ గాళ్లను పట్టుకొని కఠినాతి కఠినంగా శిక్షించాలని జర్నలిజం కాలం సమాజం కోరుకుంటుంది. సమాజంలో జర్నలిస్టులను అవమానకరంగా చిత్రీకరించే కుట్రకు పన్నుతున్న ఎంతటి వారినైనా కటినంగా ఎదురుకొని చిత్తు చేస్తామని జై భీమ్ సంస్థ చైర్మన్ డాక్టర్ బరిగెల తీవ్రంగా హెచ్చరించారు.



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్


# స్థానిక ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి ఎర్రబెల్లికి గట్టి షాక్

**పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది**
**ఎర్రబెల్లికి దెబ్బ మీద దెబ్బ.. నిన్న జడ్పీ కో అప్షన్ సభ్యులు ఎండి మాదర్.. నేడు జిల్లా నాయకులు బిల్లా సుదీర్ అనుచరుల పార్టీ మార్పుపై అయోమయంలో ఎర్రబెల్లి**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక గాంధీభవన్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డికి, రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావుకి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతి కి మారుపేరుగా నిలిచిందని, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్, వంటి నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీ ని మరింత ముందుకు తీసుకపోవలని అన్నారు.. పార్టీలో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు, పాలకుర్తి ప్రజలకు మా కుటుంబం అండగా ఉంటుందని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి గట్టిగా దెబ్బతీయలని అన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు..ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని, ప్రజలు విస్మరించిన దయాకర్ రావు తీరు మరట్లేదు అని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు, సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని తెలిపారు. పార్టీలో అందరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. మా గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కాపాడుకుంటాం అని, కొత్తగా చేరిన వారికి అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో విజయఢంకా మోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, రాయపర్తి మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మిడియ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.





# మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో 300 కి.మీ.మేర ట్రాఫిక్ జామ్


ఉత్తరప్రదేశ్(జై భీమ్ న్యూస్)

మహాకుంభమేళాకు భక్తుల రద్దీ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగా రాజ్‌కు రోజురోజుకు భక్తులు పోటెత్తుతు న్నారు. కుంభామేళా మొదలై 28 రోజులు అవుతున్నా ఇప్పటికీ రద్దీ తగ్గడం లేదు.ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఈరోజు మధ్యా హ్నా వరకు 1.42 కోట్లకు పైగా భక్తులు గంగా, సంగమంలో స్నానమా చరించారు. ఇప్పటివరకు 42 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు చేరుకున్నారు. కోట్లాది మంది భక్తులు ప్రయాగ్ రాజ్‌కు తరలివస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రోడ్డు మార్గాలన్నీ వాహ నాలతో నిండిపోయాయి.ముఖ్యంగా ప్రయాగ్‌రాజ్ వైపు సుమారు 200 కిలోమీటర్ల నుంచి 300 కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ అయింది. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గా ల్లో భారీ రద్దీ కారణంగా, అనేక మంది భక్తులు 11గంటలకు పైగా ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకున్నారు.మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. కట్ని, మైహార్, రేవా అంతటా రోడ్లు మూసుకుపోయాయి. వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి.ట్రాఫిక్‌ను నియంత్రించడానికి పోలీసులు ప్రయాగ్‌రాజ్ అధికారులతో కలిసి తీవ్రంగా ప్రయత్నిస్తు న్నారు. ఈ ట్రాఫిక్ రద్దీని నియంత్రిం చేందుకు మధ్య ప్రదేశ్‌లోనే వేలాది వాహనాలను పోలీసులు నిలిపివేస్తు న్నారు. అయినప్పటికీ వాహనాల రద్దీ ఆగడం లేదు. ఎక్కడ చూసినా వాహనాలే.. రోడ్లన్నీ వాహ నాలతోనే నిండిపోయాయి. ఒక్కమాటలో చెప్పాలంటే..ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్‌గా చెప్పవచ్చు.



# ప్రజావాణిలో హీరో అల్లు అర్జున్ మామ ఫిర్యాదు!

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)



సినీ నటుడు స్టార్ హీరో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, ఇవ్వాళ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణ లో తన ఇంటి స్థలం సేకరణపై పునరాలోచన చేయాలని కోరారు. రోడ్డు విస్తరణలో తన ప్లాటుకు చెందిన భూమిలో ఒకవైపు 20 అడుగులు, మరోవైపు 30 అడుగులు భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను చంద్రశేఖర్ రెడ్డి కోరారు. కొన్ని నెలల క్రితం కేబీఆర్ పార్కు చుట్టూ జంక్షన్ల అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందుకోసం 1100 కోట్లు ఖర్చు చేయాలని అధికా రులు నిర్ణయించారు. కేబీ ఆర్ పార్కు సమీపంలోని కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్, ముగ్ధ జంక్షన్ల పరిధిలో ఏడు స్టీల్ బ్రిడ్జీలు, ఏడు అండర్ పాసుల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. కేబీఆర్ పార్క్ చుట్టూ, సమీపంలో జంక్షన్ల పరిధిలో ట్రాఫిక్ చిక్కులతోపాటు యూటర్న్ లకు అవకాశం లేకుండా సాఫీగా వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అయితే, కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రస్తుతం ఉన్న 100 ఫీట్ల రోడ్డును రూ. 120 ఫీట్లకు విస్తరించడానికి ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ చేశారు. ఈ క్రమంలో రోడ్డు విస్తరణలో భాగంగా సినీ హీరో బాలకృష్ణ ఇంటిలో కొంతభాగం, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, అల్లు అర్జున్ మామ కె. చంద్రశేఖరరెడ్డితో పాటు పలువురు రాజకీయ పార్టీల నేతలు, బడా వ్యాపారు లకు సంబంధించిన స్థలాలు భూసేకరణలో ఉన్నాయి. ఈ క్రమంలో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణలో తన ఇంటి స్థలం సేకరణ పై పునరాలోచన చేయాలని ఆయన అధికారులను కోరారు.

# ఇల్లందుల సుదర్శన్‌కు చిరుసత్కారం

**మహనీయుల ఆశలను కొనసాగించడంలో కలిసికట్టుగా పోరాడాలి**



హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

హైదరాబాద్ నాచారంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ వారసుడు ఇల్లందుల సుదర్శన్ ను సన్మానించిన డాక్టర్ బరిగెల శివ. ఆపదలో ఉన్న వాళ్లను స్థాయికి మించి ఆదుకోవడంలో ఇల్లందుల సుదర్శన్ గొప్పతనాన్ని ప్రదర్శించగలరని కొనియాడారు. ఆపదలో ఉన్న వాళ్లకు అండగా నిలుస్తూ ఆదుకోవడంలో సుదర్శన్ ఆదర్శవంతులు అన్నారు.మహనీయుల ఆశయాలను గౌరవించడంలో మేధావి హుందాను ప్రదర్శించగలరు.అంబేద్కర్ ఆశయాన్ని కొనసాగించడానికి రాజ్యాంగాన్ని రక్షించడానికి బహుజన వర్గాలు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో చింత దేవదాస్ తదితరులు పాలొగొన్నారు.

# ఆర్‌జి కర్ మెడికోకు న్యాయం చేయండి

కొల్‌కతా : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్‌జి కర్ ఆసుప్రతి హత్యాచారం ఘటన బాధితురాలికి న్యాయం జరగాలనే డిమాండ్‌తో ఆదివారం కొల్‌కతాలో భారీ మౌన ర్యాలీ నిర్వహించారు. బాధితురాలి తొలి జయంతి సందర్భంగా 'అభరు మంచ్' బ్యానర్ కింద నిర్వహించిన ఈ ర్యాలీలో వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు సాధారణ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గన్నారు. కొల్‌కతా యూనివర్శిటీ క్యాంపస్‌కు సమీపంలోని కాలేజ్ స్వేర్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఉత్తర కొల్‌కతాలోని ప్రభుత్వ ఆసుపత్రి వరకూ జరిగింది. అక్కడ భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో ర్యాలీ ముగిసింది. ర్యాలీ కారణంగా ఆసుపత్రి వద్ద పశ్చిమ బెంగాల్ పోలీసులతో పాటు సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్) సిబ్బంది పెద్ద సంఖ్యలో మోహరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల తరువాత ఆసుపత్రి వద్ద సిఐఎస్‌ఎఫ్ భద్రతను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం ర్యాలీలో పాల్గనవారు నోటికి నల్లటి బట్టలు కట్టుకుని, బాధితురాలికి న్యాయం చేయాలని ఉన్న ప్లకార్డులు చేతితో పట్టుకున్నారు. కాగా, బాధితురాలి జయంతి సందర్భంగా నార్త్ 24 పరగణాస్ జిల్లాలో ఆదివారం మరొక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బాధితురాలి తల్లిదండ్రులు కూడా పాల్గన్నారు. ఈ కేసులో సిబిఐ దర్యాప్తుతో తాము సంతృప్తి చెందడం లేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. అలాగే, ఇదే జిల్లాలో బాధితురాలి జ్ఞాపకార్థం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# రూ.86 వేలు దాటిన బంగారం ధర

బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత మరియు అమెరికన్ విధానాల కారణంగా, ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును. ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంటుంది. తాజాగా ఫిబ్రవరి 10వ తేదీన దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఆయా ప్రాంతాలను బట్టి బంగారం ధరల్లో తేడా ఉండవచ్చని గుర్తించుకోండి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,590 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,810 వద్ద ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.



బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత మరియు అమెరికన్ విధానాల కారణంగా, ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు మరియు పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు. భారతదేశంలో బంగారం ధర వేర్వేరు నగరాల్లో మారుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో బంగారం కోసం ఒకే రేటు ఇంకా నిర్ణయించలేదు. ఆయా ప్రాంతాల ట్యాక్స్‌ను బట్టి మార్పులు ఉంటాయని గుర్తించుకోండి. వివిధ రాష్ట్రాలు, నగరాల స్థానిక పన్నులు, ఆభరణాల తయారీ ఛార్జీలు కాకుండా, మరికొన్ని అంశాలు కూడా బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. సాధారణంగా దక్షిణాది నగరమైన చెన్నైలో బంగారం ధరలు వేగంగా పెరుగుతాయి లేదా తగ్గుతాయి.

## అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు



మన భారత రైల్వేలో సరికొత్త ట్రైన్స్ అందుబాటులోకి వస్తున్నాయి. అత్యంత శక్తివంతమైన రైళ్లను పట్టాలపై ప్రవేశపెడుతోంది కేంద్రం. ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని అందించేందుకు ఎన్నో రైళ్లను తీసుకురాగా, ఇప్పుడు హైడ్రోజన్ రైలును అందుబాటులోకి తేనుంది. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ప్రపంచంలోనే అత్యంత పొడవైన, శక్తివంతమైన హైడ్రోజన్ రైలును ప్రారంభించేందుకు భారత రైల్వేలు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ రైళ్లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. త్వరలో ట్రయల్ ఆపరేషన్‌లో ఉంచనున్నారు. కేంద్ర రైల్వే మంత్రి డా. అశ్విని వైష్ణవ్ వారాంతంలో రాజ్యసభకు లిఖితపూర్వకంగా దీని గురించి సమాచారాన్ని పంచుకున్నారు. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ఈ రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన, ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించింది. భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును జింద్, సోనెపట్ సెక్షన్‌లోని 89 కి.మీ మార్గంలో పరీక్షించనున్నారు. జర్మనీ, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ తర్వాత హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేసిన ఏకైక దేశం భారతదేశం. అయితే, పైన పేర్కొన్న దేశాలలోని హైడ్రోజన్ రైళ్లు 500 నుండి 600 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. భారతదేశ హైడ్రోజన్ రైలు సామర్థ్యం 1,200 %హా%. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన హైడ్రోజన్ రైలు అని చెబుతారు. హైడ్రోజన్ రైళ్లలో ఇంధన కణాలు అమర్చబడి ఉంటాయి. ఇక్కడ, హైడ్రోజన్, ఆక్సిజన్ రెండూ కలిసినప్పుడు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్తు మోటారుకు శక్తినిచ్చి రైలును కదిలిస్తుంది. ఈ ప్రక్రియలో కాలుష్యం బయటకు రాదు. నీరు ఒక ఉప ఉత్పత్తి. డీజిల్‌తో నడిచే రైలుతో పోలిస్తే దీని శబ్ద కాలుష్యం కూడా తక్కువ. అందువలన హైడ్రోజన్ రైలు దృష్టిని ఆకర్షిస్తుంది. ఇంధనం నింపడానికి ఎక్కువ సమయం పట్టదు. 20 నిమిషాల్లో ఇంధనం నింపుకుంటే 18 గంటలు ప్రయాణిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## 2047 నాటికి ఫార్మా ఎగుమతులు..



భారత ఫార్మా ఎగుమతులు 2047 నాటికి 35,000 కోట్ల డాలర్లకు (రూ.30.10 లక్షల కోట్లు) చేరుతాయని అంచనా. అంటే ప్రస్తుత విలువతో పోల్చితే 10 రెట్లు అధికం. అలాగే ప్రస్తుతం ఫార్మా ఎగుమతుల్లో ప్రపంచ స్థాయిలో భారత్ 11వ స్థానంలో ఉండగా అప్పటికి టాప్ 5లోకి చేరుతుందని ఫార్మెక్సిల్, భారత ఫార్మా సంస్థలతో కలిసి బెయిన్ అండ్ కంపెనీ రూపొందించిన తాజా నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం అనుసరిస్తున్న పరిమాణం ఆధారిత వైఖరి నుంచి విలువ ఆధారిత వ్యూహం అనుసరించడం ద్వారానే భారత్ ఈ ఘనత సాధిస్తుందని కూడా పేర్కొంది. భారత్ ప్రస్తుతం జెనరిక్ ఔషధాల సరఫరాలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. 2023లో ఫార్మా ఎగుమతులు 2,700 కోట్ల డాలర్ల (రూ.2.32 లక్షల కోట్లు) స్థాయిలో ఉండగా 2030 నాటికి 6,500 కోట్ల డాలర్లకు (రూ.5.59 లక్షల కోట్లు) చేరగలవని అంచనా. రాబోయే కాలంలో స్పెషాలిటీ జెనరిక్స్, బయో సిమిలర్స్, ఇన్నోవేటివ్ ఫార్మా ఉత్పత్తులపై దృష్టి సారించటం ద్వారా విలువ మరింతగా పెరుగుతుందని ఆ నివేదికలో తెలిపారు. భారత ఫార్మా సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగంలోకి తేవాలంటే విధానపరమైన మద్దతు అవసరమని ఇండియన్ డ్రగ్స్ మాన్యుఫాక్యరర్స్ సమాఖ్య (ఐడీఎంఏ) జాతీయ అధ్యక్షుడు విరంచి షా అన్నారు. ప్రధానంగా ఎగుమతులకు నాన్ టారిఫ్ అవరోధాలను తొలగించి విభిన్న దేశాలకు విభిన్న ఎగుమతి వ్యూహాలు అనుసరించాలని సూచించారు. 40 కొత్త కెమికల్, బయోలాజికల్ ఎంటిటీలు అభివృద్ధి దశలో ఉన్న నేపథ్యంలో ఇన్నోవేషన్ విభాగంలో భారత ఎగుమతులు 2047 నాటికి 1,300–1,500 కోట్ల డాలర్లకు (రూ.11.18 – 12.90 లక్షల కోట్లు) చేరగలవని అంచనా. కాగా స్పెషాలిటీ జెనరిక్స్, బయో సిమిలర్స్, వ్యాక్సిన్లు, అడ్వాన్స్‌డ్ థెరపీల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా 2047 నాటికి అంచనా వేస్తున్న ఎగుమతుల స్థాయికి చేరగలుగుతామని ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ రాజా భాను అన్నారు.

## అమాయక ప్రజలు చనిపోవడం ఆగాలని పుతిన్ కోరుకుంటున్నారు

వాషింగ్టన్ : యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆగాలని పుతిన్ కోరుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. తాను ఇటీవల రష్యా అధ్యక్షుడితో సంభాషించిన ఫోన్‌కాల్ వివరాలను ట్రంప్ తాజాగా వెల్లడించారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో న్యూయార్క్ పోస్టు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ వివరాలు వెల్లడించారు. "ప్రజలు చనిపోవడం ఆపాలని ఆయన అనుకొంటున్నారు. మరణించిన వారంతా యువత, మంచివాళ్లు. వారు మీ పిల్లల్లాంటి వారే. అకారణంగా లక్షల మంది చనిపోయారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అలాగే, ఒక వేళ తాను 2022 సమయంలోనే అధ్యక్షుడిగా ఉండి ఉంటే.. ఈ యుద్ధం ఎప్పటికీ జరిగేది కాదన్నారు. అలాగే, తనకు రష్యా అధినేతతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తు చేశారు. "నాకు పుతిన్‌తో సత్సంబంధాలున్నాయి. దేశానికే బైడెన్ ఓ అవమానం" అని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, ఇరాన్ విషయాన్ని ట్రంప్ ప్రస్తావిస్తూ.. తాను సైనిక చర్యల కంటే చర్చలకే అధిక ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ఇరాన్‌తో నాన్ న్యూక్లియర్ ఒప్పందం చేసుకోవాలని అనుకొంటున్నట్లు వెల్లడించారు. బాంబు దాడుల కంటే దీనిని తాను ఇష్టపడతానని చెప్పారు. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ట్రంప్ ప్రతిపాదించారు. అయితే, కీవ్ ఆధీనంలో అరుదైన ఖనిజాలను దీని కింద అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. ఈవారం మ్యూనిచ్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో భేటీ కానున్నారు. ఈ భేటీలో ట్రంప్ ప్రతిపాదనపై స్పష్టత రానుంది.

## 'ప్రెసిడెంట్ మస్క్' టైమ్ మ్యాగజైన్ కవర్ పేజీ

ప్రపంచ బిలీయనర్ ఎలాన్ మస్క్‌ను అమెరికా అధ్యక్షుడిగా పేర్కొంటూ టైమ్ మ్యాగజైన్ ఓ కవర్ పేజీని ప్రచురించడం సంచలనంగా మారింది. ఓవల్ ఆఫీస్‌లోని అమెరికా అధ్యక్షుడి స్థానంలో మస్క్ కాఫీ కప్‌తో కూర్చొని ఉన్నట్లుంది. అలాగే, "ఇన్‌సైడ్ ఎలాన్ మస్క్ వార్ ఆన్ వాషింగ్టన్" అనే పేరుతో కవర్ పేజీ కథనం రాసింది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటి నుంచి ఇప్పటి వరకు ట్రంప్ కోసం మస్క్ చేసిన కృషిని, ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వానికి అందిస్తున్న సహకారాన్ని వివరించింది. దేశంలో ఉన్న మిలియన్ల మంది ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తు మస్క్ దయపై ఆధారపడి ఉందని టైమ్ తన కథనంలో తెలిపింది. మస్క్ ట్రంప్‌నకు తప్ప మరెవరికీ జవాబుదారీగా వ్యవహరించరని పేర్కొంది. తన అజెండాకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండేలా మస్క్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని, ఈ నేపథ్యంలోనే యుఎస్ఎయిడ్‌ను మూసివేయించారని పత్రిక విమర్శించింది.కాగా, టైమ్ మ్యాగజైన్ మస్క్‌ను కవర్‌పేజీపై ప్రచురించడం ఇది రెండోసారి. గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు కీలకపాత్ర పోషించారని చెబుతూ మస్క్‌ను 'కింగ్ మేకర్'గా పేర్కొంది. 'సిటిజన్ మస్క్: ఆయన చేయవలసిన జాబితాలో తరువాత ఏంటి?' అనే టైటిల్‌తో కవర్ పేజీని ప్రచురించింది. అయితే, ట్రంప్ కథనంపై ట్రంప్ వ్యంగ్యంగా స్పందించారు. 'టైమ్ మ్యాగజైన్ ఇంకా నడుస్తోందా..? ఇప్పటి వరకు అది ఉన్న విషయమే నాకు తెలియదు' అని వెటకారంగా అన్నారు. అలాగే, మస్క్ అమెరికాలో జన్మించలేదు కాబట్టి ఆయన ఎప్పటికీ దేశాధ్యక్షుడు కాలేరని ట్రంప్ స్పష్టం చేశారు. తన ఆదేశాలకు అనుగుణంగానే ఎలాన్ పని చేస్తున్నారని చెప్పారు.



## ముంచేస్తోన్న డిజిటల్ స్టార్స్

**ఫ్యాషన్ బ్రాండ్స్‌లోనే ఎక్కువ మోసాలు**



డిజిటల్ స్టార్లుగా చెప్పుకుంటున్న ఇన్‌ఫ్లుయెన్సర్లు వినియోగదారులను భారీగా తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) వెల్లడించింది. మూడింట రెండొంతుల మంది లేదా 69 శాతం మంది నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతూ.. వినియోగదారులను ముంచేస్తోన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. 'ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ 2024' జాబితాలో పేర్కొన్న ఇన్‌ఫ్లుయెన్సర్ల తీరును పరిశీలించి ఎఎస్‌సిఐ ఓ రిపోర్ట్‌ను రూపొందించింది. 2024 సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యకాలంలో వారు ఇన్‌స్ట్రాగాం, యూట్యూబ్‌లో ప్రమోట్ చేసిన పోస్టులను పరిశీలించింది. ఈ టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్స్‌ను దాదాపు 11 కోట్ల మంది అనుసరిస్తున్నారు. ఎఎస్‌సిఐ రిపోర్ట్ ప్రకారం.. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) నిబంధనల ప్రకారం.. ఉత్పత్తులు, బ్రాండ్ ప్రమోషన్ సమయంలో కీలక వివరాలను వినియోగదారులకు వెల్లడించడంలో 69 శాతం మంది విఫలమవుతున్నారు. 100 పోస్టుల్లో 29 మాత్రమే తగినన్ని వివరణలతో కూడినవి ఉంటున్నాయి. 69 కేసుల్లోనూ ఉల్లంఘనలు నిరూపించబడ్డాయి. ముఖ్యంగా ఫ్యాషన్, లైఫ్‌స్టయిల్, టెలికం ఉత్పత్తులు, పర్సనల్ కేర్ విభాగాల్లో 62 శాతం మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుదోవ పట్టించే పోస్టులు పెడుతున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రకటనల్లో పారదర్శకత లోపించడం, నిబంధనలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తుండటం ఆందోళనకరమైన విషయమని ఎఎస్‌సిఐ రిపోర్ట్‌లో పేర్కొంది. నియంత్రణ సంస్థల చర్యలకు గురికాకుండా ప్రకటనకర్తలు, ఏజెన్సీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సమష్టిగా నిబంధనలకు అనుగుణంగా పని చేయడంపై దృష్టి పెట్టాలని ఎఎస్‌సిఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెక్రటరీ జనరల్ మనిషా కపూర్ పేర్కొన్నారు. టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా నిబంధనలు, పారదర్శకతకు కట్టుబడిలేకపోవడం నిరాశకు గురి చేస్తోందన్నారు.

## రూపాయి మార్పులపై ఆందోళన లేదు



రూపాయి విలువ రోజువారి మార్పులపై రిజర్వ్ బ్యాంక్ పెద్దగా ఆందోళన చెందదని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. శనివారం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం మల్హోత్రా మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయన్నారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే రిజర్వు బ్యాంక్ దృష్టి కేంద్రీకరిస్తుందన్నారు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ ఆర్‌బిఐ చూడబోదన్నారు. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే మాత్రమే సెంట్రల్ బ్యాంక్ జోక్యం చేసుకుంటామన్నారు. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోబోమని స్పష్టం చేశారు. రూపాయి విలువ 5 శాతం పతనమైతే దేశీయంగా ద్రవ్యోల్బణం 30–35 బేసిస్ పాయింట్ల మేర పెరుగుతుందని గవర్నర్ తెలిపారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి విలువ తగ్గుతోందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు రూపాయిని ఒత్తిడికి గురి చేస్తోన్నాయన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభించొచ్చన్నారు.

## రూపాయి మరింత పతనం..

**నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..**

అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 415 పాయింట్ల నష్టంతో 77, 444 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది.



# భారత్‌పై ఓటమితో ఇంగ్లండ్‌కు బిగ్ షాక్..




మూడు వన్డేల సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు వరుసగా రెండు పరాజయాలను ఎదుర్కొంది. దీంతో సిరీస్ ఓడిపోయింది. ఈ క్రమంలో ఇంగ్లండ్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. గాయంతో ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఓ డేంజరస్ ప్లేయర్ తప్పుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా 10 రోజుల కంటే తక్కువ సమయం మాత్రమే ఉంది. అంతకుముందే ఇంగ్లాండ్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు యువ విధ్వంసక బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్ గాయం కారణంగా మొత్తం టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. జాకబ్ బెథెల్ భారత్‌తో జరిగిన రెండో వన్డే ఆడలేదు. ఆ సమయంలో అతను ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేడని దాదాపుగా నిర్ధారించారు. భారత్‌తో జరిగే చివరి వన్డే కోసం బెథెల్ జట్టుకు టామ్ బాంటన్‌ను కవర్ టర్నర్‌గా ఎంపిక చేశారు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా బెథెల్ స్థానంలో వచ్చే అవకాశం ఉంది. భారత్‌తో జరిగిన రెండో వన్డే సందర్భంగా ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ఇప్పటికే జోస్ బట్లర్ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడటం కష్టమని స్పష్టం చేశాడు. జాకబ్ బెథాల్ ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేడని తెలిపాడు. అతను ఈ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. ఇది ఇంగ్లండ్ జట్టుకు చాలా నిరాశ కలిగించే విషయం. గాయం కారణంగా అతను ఈ టోర్నమెంట్‌కు దూరంగా ఉండటం చాలా సిగ్గుచేటు. ఇంగ్లాండ్ జట్టు ప్రస్తుతం చాలా మంది ఆటగాళ్ల గాయాలతో ఇబ్బంది పడుతోంది. ఆ జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జేమీ స్మిత్ కూడా గాయపడ్డాడు. దీని కారణంగా, కటక్‌లో భారత్‌తో జరిగిన రెండో వన్డే సందర్భంగా, జట్టు అసిస్టెంట్ కోచ్ మార్కస్ ట్రెస్కోథిక్, పాల్ కాలింగ్‌వుడ్‌లను సబ్-ఫీల్డర్లుగా చేయవలసి వచ్చింది. మరికొంత మంది ఇంగ్లాండ్ ఆటగాళ్లు గాయపడితే ఈ కోచ్‌లు ఫీల్డింగ్ కోసం మైదానంలోకి వెళ్లాల్సి ఉంటుంది. భారత్‌తో జరిగిన తొలి రెండు వన్డేల్లో ఇంగ్లాండ్ ఓడిపోయింది. ఇప్పుడు వారి దృష్టి సిరీస్‌లోని మూడవ మ్యాచ్ గెలవడంపై ఉంది. ఇంగ్లండ్ జట్టు విజయంతో ఛాంపియన్స్ ట్రోఫీలోకి వెళ్లాలని కోరుకుంటోంది. తద్వారా వారి ఆత్మవిశ్వాసం కొంచెం పెరుగుతుంది. ప్రస్తుతానికి ఇంగ్లాండ్ బౌలర్లు అంత బాగా రాణించలేకపోతున్నారు. ముఖ్యంగా భారత పిచ్‌లపై బౌలర్లు చాలా పరుగులు ఇచ్చారు. రెండో వన్డేలో ఆ జట్టు 300 కంటే ఎక్కువ పరుగులు చేసింది. అయినప్పటికీ, ఇంగ్లండ్ జట్టు లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది.

## ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్




వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా జరిగిన చివరి టెస్టును ఆస్ట్రేలియా విజయంతో ముగించింది. శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్ల తేడాతో ఆసీస్ గెలుపొందింది. సిరీస్‌ను 2-0 తేడాతో ఆసీస్ క్లీన్ స్వీప్ చేసింది. శ్రీలంక నిర్ధేశించిన 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి అలవోకగా చేధించింది ఆస్ట్రేలియా. ఉస్మాన్ ఖావా జా(27), మార్నస్ లబుషేన్(26) అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు 211/8 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు ఆట ను ప్రారంభించిన శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌటైంది. దీంతో పర్యాటక ఆసీస్ ముందు కేవలం 75 పరుగుల లక్ష్యా న్ని మాత్రమే శ్రీలంక ఉంచగలిగింది. కాగా లంక బ్యాటర్లలో ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ (76) టాప్ స్కోరర్. వికెట్ కీపర్ కుశాల్ మెండి స్ (48) రాణించాడు. ఈ మ్యాచ్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్న సీనియర్ బ్యాటర్ దిముత్ కరుణరత్నే కేవలం 14 పరుగులే చేసి ఔటయ్యాడు. పతుమ్ నిషాంక (8), దినేశ్ చండిమాల్ (12), కమిందు మెండీస్ (14), కెప్టెన్ ధనంజయ డిసిల్వ(23) రాణించలేకపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మాథ్యూ కునేమన్, నాథన్ లియోన్ తలా నాలుగు వికెట్లు పడగొట్టి లంక పతనాన్ని శాసించారు. కాగా ఆస్ట్రేలియా ఇప్పటికే డబ్ల్యూటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్‌ను ఓడించి ఆసీస్ తమ టైటిల్ బెర్త్‌ను ఖారారు చేసుకుంది. జూన్ 11 నుంచి జూన్ 15 వరకు లార్డ్స్ వేదికగా జరగనున్న ఈ మహాపోరులో దక్షిణాఫ్రికాతో ఆసీస్ తలపడనుంది.

## మూడో వన్డే నుంచి ఇద్దరు ఔట్?




భారత్ ఇంగ్లాండ్‌ను ఓడించి వన్డే సిరీస్ గెలిచింది. మూడవ వన్డేలో జట్టులో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉంది. ఓపెనర్లు రోహిత్, గిల్ కొనసాగే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ కూడా స్థానాలు ఖాయం. కానీ, కేఎల్ రాహుల్ స్థానంలో రిషబ్ పంత్ ఆడవచ్చు. బౌలింగ్‌లో మహ్మద్ షమీకి విశ్రాంతి ఇచ్చి అర్ష్‌దీప్‌ను తీసుకోవచ్చు. అక్షర్ పటేల్ స్థానంలో కుల్దీప్ యాదవ్ ఆడే అవకాశం ఉంది. కటక్‌లో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లాండ్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి భారత జట్టు సిరీస్‌ను గెలుచుకుంది. మొదటి రెండు వన్డేల్లో భారత జట్టు అద్భుతమైన ఆటతో విజయం సాధించింది. అయితే, ఈ రెండు మ్యాచ్‌లలో భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పులు కనిపించాయి. మొదటి మ్యాచ్‌లో భారత్ ఫీల్డింగ్ చేసిన ప్లేయింగ్ ఎలెవన్ నుంచి రెండవ మ్యాచ్‌లో రెండు మార్పులు జరిగాయి. ఇప్పుడు మూడవ మ్యాచ్‌లో, భారత ప్లేయింగ్ ఎలెవన్ మరోసారి మారడం చూడవచ్చు. మూడో వన్డే కోసం భారత జట్టులో జరిగే మార్పులు ఎలా ఉండనున్నాయో ఓసారి చూద్దాం.. భారత జట్టు టాప్ ఆర్డర్‌లో మార్పు ఉండే అవకాశం చాలా తక్కువ. రోహిత్ శర్మ, శు భ్‌మాన్ గిల్‌ల ఓపెనింగ్ జోడీ చాలా విజయవంతమైంది. ఈ జోడీ కొనసాగే అవకాశం ఉంది. కటక్‌లో విరాట్ కోహ్లీ విఫలమయ్యాడు. కాబట్టి, అతను తన లయను తిరిగి పొందేందుకు గత మ్యాచ్‌లో కూడా అతనికి అవకాశం ఇవ్వవచ్చు. దీనితో పాటు, శ్రేయాస్ అయ్యర్ నాలుగో స్థానంలో స్థానం కూడా ఖాయంగా కనిపిస్తోంది. అయ్యర్ ఇప్పటివరకు తనకు లభించిన అన్ని అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. అయితే, ఐదవ స్థానంలో మార్పు ఉండవచ్చు. వికెట్ కీపర్‌గా, బ్యాట్స్‌మన్‌గా కేఎల్ రాహుల్ విఫలమయ్యాడు. అతని స్థానంలో రిషబ్ పంత్‌కు అవకాశం ఇవ్వవచ్చు. మొదటి రెండు వన్డే మ్యాచ్‌లలో అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించలేదు. ఈ రెండు మ్యాచ్‌ల్లో మహ్మద్ షమీ ఆడాడు. కానీ, అతను పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. రెండో వన్డేలో షమీ చాలా ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని, షమీ పనిభారాన్ని నిర్వహించడం కూడా జట్టు యాజమాన్యం మనసులో ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, షమీకి విశ్రాంతి ఇచ్చి, చివరి వన్డేకు అర్ష్‌దీప్‌ను తీసుకోవచ్చు. మొదటి రెండు వన్డేల్లో రవీంద్ర జడేజా అద్భుతంగా రాణించాడు. కానీ, అక్షర్ పటేల్ బంతితో చాలా సాధారణమని నిరూపించుకున్నాడు. చివరి వన్డేలో అక్షర్ స్థానంలో కుల్దీప్ యాదవ్ తిరిగి రావొచ్చు.

## రోహిత్ విధ్వంసం.. భారత్‌కు సిరీస్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భారత్ జోరు కొనసాగుతోంది. వరుస మ్యాచ్‌లలో విఫలమవుతూ వస్తున్న టీమిండియా సారథి రోహిత్ శర్మ సెంచరీతో కదంతొక్కాడు. 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో చెలరేగిన హిట్‌మ్యాన్ 119 పరుగులు చేసి భారత్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. రోహిత్ తోడు మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(60) సైతం అర్ధ శతకంతో చెలరేగి భారత్‌కు శుభారంభం ఇచ్చారు. మూడ వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. రాణించిన రూట్, డక్కెట్.. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(65), జోరూట్(69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(41), జోస్ బట్లర్(34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35)రాణించగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తీ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష ఛేదనకు దిగిన భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి విజయం సాధించింది. కెప్టెన్ రోహిత్ శర్మ శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(44), అక్షర్ పటేల్(41 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జేమీ ఓవర్టన్(2/27) రెండు వికెట్లు తీయగా.. ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ భారీ సిక్సర్లతో విధ్వంసం చేశాడు. పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 77 పరుగులు చేసింది. పవర్ ప్లేలోనే రోహిత్ శర్మ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. తర్వాత శుభ్‌మన్ గిల్ 45 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 136 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని జేమీ ఓవర్టన్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన కవర్ డ్రైవ్‌తో బౌండరీ కొట్టాడు. కానీ అతన్ని ఆదిల్ రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్ వేగంగా పరుగులు చేశాడు. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

## గాయంతో సింధు ఔట్




భారత స్టార్ షట్లర్, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి సింధు 2025 ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్ పోటీల నుంచి తప్పుకుంది. గతంలో మెడల్ సాధించిన భారత జట్టులో పి.వి సింధు కీలక పాత్ర పోషించింది. గాయంతో బాధపడుతున్న పి.వి సింధు చైనా వేదికగా జరుగనున్న ప్రతిష్టాత్మక పోటీలకు దూరమైంది. ఫిబ్రవరి 11-16న ఈ టోర్నమెంట్ జరుగనుండగా.. భారత జట్టు గువహటిలో శిక్షణ శిబిరంలో సాధన చేస్తోంది. సింధుతో పాటు లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణరు, సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు సైతం శిక్షణ శిబిరంలోనే ఉన్నారు. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్ కఠినమైన గ్రూప్-డిలో చోటుచేసుకుంది. గత సీజన్ రన్నరప్ దక్షిణ కొరియా, మకావులు ఈ గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 12న మకావు, 13న దక్షిణ కొరియాతో భారత్ తలపడనుంది. '2025 బ్యాడ్మింటన్ ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో ఆడటం లేదు. శిక్షణ శిబిరంలో సాధన చేస్తుండగా గాయమైంది. ఎంఆర్ఐ స్కానింగ్‌లో గాయం నుంచి కోలుకునేందుకు సమయం పడుతుందని తేలింది. భారత జట్టుకు నా శుభాకాంక్షలు' అని సింధు సోషల్ మీడియాలో వెల్లడించింది.

## రంజీ ట్రోఫీలో వికెట్ల వర్షం..

ముంబై రంజీ జట్టు ఆటగాడు శార్దూల్ ఠాకూర్ హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శించాడు. 18.5 ఓవర్లలో 58 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టిన శార్దూల్, ముంబై జట్టుకు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ అద్భుత ప్రదర్శనతో ఇంగ్లాండ్ పర్యటనలో భారత జట్టులో చోటు దక్కే అవకాశాలు మెరుగుపడుతున్నాయి. రంజీ ట్రోఫీలో ఇప్పటివరకు 32 వికెట్లు తీసిన శార్దూల్ బ్యాటింగ్‌లో కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు. ముంబై స్టార్ ఆటగాడు శార్దూల్ ఠాకూర్ దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో హర్యానాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ 6 వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ ఆరు వికెట్లు పడగొట్టి హర్యానా తొలి ఇన్నింగ్స్‌ను 301 పరుగుల వద్ద ముగించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 315 పరుగులు చేయగా, ఇప్పుడు 14 పరుగుల ఆధిక్యంలో ఉంది. శార్దూల్ నిలకడగా అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం వల్ల, భారత సెలెక్టర్లు అతన్ని ఎక్కువ కాలం విస్మరించడం అంత సులభం కాదు. టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తున్న భారత జట్టు తరపున శార్దూల్ తన ఎంపికను నిరంతరం బలపరుస్తున్నాడు. హర్యానా తరపున ఓపెనర్ అంకిత్ కుమార్ ఒక ఎండ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కానీ, మరో ఎండ్ నుంచి పడిపోతున్న వికెట్ల కారణంగా ముంబైపై పెద్దగా ఒత్తిడి లేదు. అంకిత్ 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, జట్టులోని మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. 18.5 ఓవర్లు బౌలింగ్ చేసిన శార్దూల్ కేవలం 58 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అతను తన స్పెల్‌లో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా బౌలింగ్ చేశాడు. ప్రస్తుత రంజీ సీజన్‌లో శార్దూల్ బ్యాట్‌తో పాటు బంతితో కూడా అద్భుతంగా రాణించాడు. అతను ఇప్పటివరకు తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శార్దూల్ మూడు అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే ముంబై జట్టు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు శార్దూల్ తన పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో శార్దూల్ ఇప్పటివరకు 32 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టెస్ట్ సిరీస్‌లో భారత్ శార్దూల్‌ను చాలా మిస్ అయింది. ఇప్పుడు అతని ప్రదర్శన ఎంతగా ఉందంటే అతన్ని విస్మరించడం అంత సులభం కాదు. జూన్‌లో భారత్ టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, శార్దూల్ తన ప్రదర్శనతో పర్యటనకు ఎంపికైన జట్టులో తన పేరు ఖచ్చితంగా ఉండేలా నిరంతరం చూసుకుంటున్నాడు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రేమికుల రోజు కానుకగా రిలీజ్

హీరో సిద్దు జొన్నలగడ్డ నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'కృష్ణ అండ్ హిజ్ లీల'. కరోనా సమయంలో ఓటీటీలో నేరుగా విడుదలైన ఈ సినిమా విశేష ఆదరణ పొందింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజరు రెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. అయితే ఈ చిత్రాన్ని 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్‌తోపాటు కొత్త ట్విస్ట్‌తో ఈనెల 14న ప్రేమికుల రోజు కానుకగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ,'ఈ సినిమా నాకు చాలా స్పెషల్. అభిమానుల కోరిక మేరకు ఈ సినిమాని థియేటర్స్‌కి తీసుకొస్తే బాగుంటుందనిపించింది. రానాకు చెబితే తక్కువ సమయంలోనే రిలీజ్ ప్లాన్ చేశారు' అని తెలిపారు. 'ప్రతి మనిషి జీవితంలో ఏదో ఒక కాంప్లికేషన్ ఉంటుంది. నా జీవితంలో డైరెక్టర్ రవికాంత్, తర్వాత సిద్దు కాంప్లికేటెడ్(నవ్వుతూ). రవికాంత్ చెప్పిన కథ మనసుకు చాలా దగ్గరగా ఉంది. అందరి జీవితంలో అది జరుగుతుంది. కానీ దాని గురించి ఎవరూ మాట్లాడరు. ఈ సినిమాని థియేటర్స్‌లో రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. టీలో మాదిరిగానే థియేటర్లలో కూడా ఈ సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అని హీరో రానా దగ్గుబాటి చెప్పారు.



# లెక్కల మాస్టర్ 'లెక్క' తప్పు



అల్లు అర్జున్‌ను ఏకంగా సీనియర్ నటుడు ఎస్వి రంగారావుతో డైరెక్టర్ సుకుమార్ పోల్చడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లు అర్జున్ – సుకుమార్ కలయికలో తెరకెక్కిన పుష్ప 2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో శనివారం సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని , ఈసారి ఎలాంటి హడావిడి , ఆర్భాటాలు చేయకుండా చాల సింపుల్ గా , రహస్యంగా ఈవెంట్ జరిపారు. కాగా ఈవెంట్ లో సుకుమార్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ను ఏకంగా రంగారావుతో పోల్చడం పై చాలామంది విమర్శలు చేస్తున్నారు. భారతీయ చలన చిత్ర రంగంలోనే ఎస్వీఆర్‌ని కొట్టే ఆర్టిస్టు ఇప్పటి వరకూ పుట్టడు.. పుట్టబోడు. అలాంటి ఎస్వీఆర్ తో బన్నీని పోల్చడం ఏమాత్రం బాగాలేదు. ఒకవేళ అభిమానులు సుకుమార్ దగ్గర ఈ విషయాన్ని సరిగ్గా చెప్పినట్టే ప్రస్తావించి, తమ అభిమానాన్ని చాటుకొని ఉండొచ్చు. కానీ.. దాన్ని సుకుమార్ మనసులోనే దాచుకోవాల్సింది. ఎందుకంటే సుకుమార్ లాజిక్కుల్లో దిట్ట. ఎస్వీఆర్ బన్నీ.. పోలిక లేదు కదా.. అని మనసులోనే అనుకొని, దాన్ని అక్కడే నిక్షిప్తం చేయాల్సింది. దాన్ని అందరి ముందూ బయట పెట్టాడు. అప్పటికప్పుడు ఈ పోలిక వేదిక ముందున్నవాళ్లనీ, ముఖ్యంగా అల్లు అర్జున్‌నీ, ఆయన అభిమానుల్ని సంతోషపరిచి ఉండొచ్చు,. కానీ కాసేపయ్యాక ఆలోచిస్తే.. 'ఈ పోలిక ఎంత దారుణం' అని స్వయంగా సుకుమార్‌కే అనిపించి ఉండొచ్చు అని నెటిజన్లు కామెంట్స్ వేస్తున్నారు.

# మిస్ ఇళయా.. కొత్త సినిమా ఓపెనింగ్..



తాజాగా ఓ కొత్త సినిమా ఓపెనింగ్ అయింది. కాస్మిక్ పవర్ ప్రొడక్షన్ బ్యానర్ పై కుషాల్ జాన్ హీరోగా వేముల జి దర్శకత్వంలో మట్టా శ్రీనివాస్ నిర్మాతగా, చాహితీ ప్రియా సహా నిర్మాతగా తెరకెక్కుతున్న సినిమా 'మిస్ ఇళయా'. ఈ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మూవీ యూనిట్, పలువురు సినీ పత్రముఖులు పాల్గొనగా ప్రముఖ జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి దింటకుర్తి మురళీ కృష్ణ పర్యవేక్షణలో పూజ కార్యక్రమం నిర్వహించారు. మూవీ ఓపెనింగ్ సందర్భంగా హీరో కుషాల్ జాన్ మాట్లాడుతూ.. ఈ సినిమా కథ వినగానే చాలా ఆసక్తిగా అనిపించింది. నేను ఇలాంటి పాత్ర చేయడం ఇదే మొదటిసారి. నా కెరీర్‌లో ఈ పాత్ర ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుంటుంది అని తెలిపారు. డైరెక్టర్ వేముల జి మాట్లాడుతూ.. ఈ సినిమా ఓ వినూత్నమైన కథతో రానుంది. హీరో కుషాల్ జాన్ ఈ పాత్రకు న్యాయం చేస్తారు. సినిమాని అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నాము అని అన్నారు. నిర్మాత మట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మా బ్యానర్ కాస్మిక్ పవర్ ప్రొడక్షన్ పై వస్తున్న ఈ సినిమా కోసం ఎంతో అన్వేషణ చేసి, మంచి కథను ఎంపిక చేసుకున్నాం. సినిమాకు అనుగుణంగా సాంకేతిక బృందం, నటీనటులను ఎంపిక చేసుకున్నాం. ప్రేక్షకులకు కచ్చితంగా ఈ సినిమా నచ్చుతుంది. మిస్ ఇళయా మొదటి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలు త్వరలో ప్రకటిస్తాం అని తెలిపారు.

# అభిమానులపై హీరో సిద్ధార్థ్ వ్యాఖ్యలు

కెరీర్ ప్రారంభంలో లవర్ బాయ్ ఇమేజ్‌తో టాలీవుడ్‌ను ఊపేసిన తమిళ హీరో సిద్ధార్థ్, కొంతకాలం పాటు వరుస విజయాలతో తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. అయితే ఊహించని విధంగా ఆయన కెరీర్ దారిదప్పటానికి దిగజారిపోయింది. వరుస ఫ్లాప్‌లు ఎదుర్కొంటూ సక్సెస్ కోసం ఎదురుచూస్తూ చివరికి తెరపై కనుమరుగయ్యారు. హీరోగా నిలదొక్కుకోవడం కష్టమవుతుండటంతో కొన్ని సినిమాల్లో అతిథి పాత్రలు కూడా పోషించారు. అయితే, సినీ ప్రస్థానంలో కేవలం సినిమా పరాజయాలే కాదు, వివాదాలతోనూ తరచూ వార్తల్లో నిలుస్తూ వస్తున్నారు. తాజాగా తన ఆరోగ్య పరిస్థితి గురించి ఓ షాకింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చి తన అభిమానులను ఆశ్చర్యానికి గురిచేశారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తాను అరుదైన వ్యాధితో బాధపడుతున్నానని, ఆ వ్యాధికి కారణం అభిమానులేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టార్‌డమ్ అందుకోవాలని ఎంతగానో ప్రయత్నించినా, దానివల్లే తన ఆరోగ్యంలో మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. "సినీ పరిశ్రమలో ఎంతో మంది హీరోలు స్టార్‌డమ్ కోసం పరితపిస్తుంటారు. నేనూ అదే చేశాను. అయితే, స్టార్‌డమ్ వచ్చాక జీవితాన్ని ఆస్వాదించాల్సిన సమయానికి నేను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయ్యాను. నా అభిమానులు నన్ను గాఢంగా ఫాలో అవ్వడం, నాతో మాట్లాడటానికి ఆసక్తి చూపడం మొదలయ్యింది. అయితే, వారితో మాట్లాడటం నాకు భయంగా మారింది. నాలో ఏదో అసహజమైన భయం పెరిగిపోయింది. రోజురోజుకూ ఆ భయం తీవ్రమై, మానసిక ఒత్తిడిని తెచ్చిపెట్టింది" అని వివరించారు. ఈ పరిణామాల కారణంగా ఒకసారి వైద్యుడిని సంప్రదించాల్సి వచ్చిందని, అప్పుడు తనకు "పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్" (%ఘణ%) అనే అరుదైన వ్యాధి సోకిందని తెలిసిందన్నారు. ఈ వ్యాధి కారణంగా ఆయన ఏకంగా ఏడు నుంచి ఎనిమిది సంవత్సరాల పాటు మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. సిద్ధార్థ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. స్టార్‌డమ్ దక్కించుకోవడం కోసం ఎంతగానో ప్రయత్నించిన హీరో, అదే స్టార్‌డమ్ వల్ల ఇంతటి మానసిక ఒత్తిడిని ఎదుర్కోనాల్సి రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలాంటి అరుదైన వ్యాధి కూడా ఉంటుందా? అని ఫ్యాన్స్ కంగారు పడుతున్నారు.

# 'లైలా'ను చూస్తే.. హాయిగా నవ్వుకుంటారు..



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'కు రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సాహు గారపాటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "లైలా వంటి కథలు వచ్చి చాలా కాలమైంది. ఇందులో లవ్ స్టోరీ తో పాటు ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. ఫస్ట్ హాఫ్ అంతా సోను వుంటాడు. తన లవ్ స్టోరీ ఫస్ట్ హాఫ్‌లో వుంటుంది. అనుకోని కారణంగా తనని లైలాగా మార్చుకుంటాడు. ఆ కారణం చాలా ఎమోషనల్ గా వుంటుంది. ఇక సినిమాలో ఆడల్ట్ కామెడీ అంటూ ఏమీ లేదు. రెగ్యులర్ గా మనం మాట్లాడుకున్నదే ఉంటుంది. యూత్‌ని టార్గెట్ చేశాం. అయితే ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారు. నవ్వించాలనే ప్రయత్నంతో చేసిన సినిమా ఇది. అందులో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం. మెగాస్టార్ చిరంజీవి ట్రైలర్ చూశారు. కొత్త ప్రయత్నం చేశామని విశ్వక్ ని మెచ్చుకున్నారు. ఆయనకి ట్రైలర్ చాలా నచ్చింది. ఇక చిరంజీవితో సినిమా మే, జూన్‌లో ప్రారంభమవుతుంది. వచ్చే సంక్రాంతికి విడుదల చేస్తాం. అనిల్ రావిపూడి మార్క్‌లో పర్ఫెక్ట్ కమర్షియల్ సినిమాలా వుంటుంది. వింటేజ్ చిరంజీవిలా ఆయన రోల్ ఉంటుంది. తన కథకు తగ్గట్టుగా విశ్వక్‌ని చూపించడంలో డైరెక్టర్ రామ్ నారాయణ్ వందశాతం సక్సెస్ అయ్యాడు. సినిమాని చాలా అద్భుతంగా తీశాడు.

# 'యానిమల్ ఆరాధ్య' ఓ ప్రయోగం



స్టిల్ ఫొటోగ్రాపర్ నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్రలో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్‌కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రధాన పాత్రతో రామ్‌గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే. ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్య దేవితో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్‌తో ఫొటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేశారు. ఆదివారం దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ ఫొటో సిరీస్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'అడవి మృగలంటేనే అందరూ భయపడతారు. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపుగోలుగా మచ్చిక చేసుకుని, ఈ ఫొటో సిరీస్ చేసింది. ఇలా అడివి జంతువులతో ఒక అమ్మాయి ఫొటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్. భారతీయ సినీ చరిత్రలో ఇంత వినూత్న తరహాలో చిత్రీకరించిన ఫొటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నాను. ఈ నెల 28న మా 'శారీ' విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి' అని తెలిపారు. 'నేను ఆర్జీవీ వద్ద పదేళ్లుగా వర్క్ చేస్తున్నాను. ఓ రోజు నాకు 'శారీ' చిత్రంలోని పాటలను చూపించారు. ఆరాధ్య ఆ పాటల్లో చాలా అందంగా, హుందాగా కనిపించింది. అయితే ఆరాధ్యని ప్రత్యేకంగా ఓ ఫొటో షూట్ చేద్దామని అడిగాను. దానికి ఆర్జీవీ ఎప్పుడూ రెగ్యులర్‌గా ఉండే ఫోటోలు కాదు ఏదైనా డిఫరెంట్‌గా చేయమని చెప్పారు. అప్పుడు వైల్డ్ యానిమల్స్‌తో ఓ ఫొటో షూట్ చేస్తానని చెప్పాను' అని అన్నారు.

# నవంబర్ నుంచి 'దేవర2' షూటింగ్?



ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.

# 'వీడీ 12' టైటిల్ టీజర్‌కు ముహూర్తం ఫిక్స్..



స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ మూవీ 'వీడీ 12'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ నుంచే 'వీడీ 12' సినిమా దేశవ్యాప్తంగా మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. మేకర్స్ 'వీడీ 12' సినిమా టైటిల్ టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ నెల 12వ తేదీన 'వీడీ 12' సినిమా టైటిల్, టీజర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో కిరీటాన్ని చూపించడంతో పాటు 'ది సైలెంట్ క్రౌన్, అవేట్స్ ది కింగ్..' అని రాసిన క్యాప్షన్ ఆసక్తి రేపుతోంది. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఓ మరచిపోలేని మూవీని అందించేందుకు 'వీడీ 12' టీమ్ శ్రమిస్తోంది. దీంతో ఈ టైటిల్ టీజర్ ఎలా ఉండబోతుందా.. ఇది ఎలాంటి సంచలనం సృష్టిస్తుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. అయితే టైటిల్ టీజర్ కోసం పలువురు పాన్ ఇండియా హీరోలు తమ గొంతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర హిందీ టైటిల్ టీజర్‌కు బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఇచ్చాడని సమాచారం.